ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంపుటి
ఆదివారం 16-11-1975

పగవులు

వెలుగును చీకటి మింగుతోంది. ఆకాశంలో మినుకు మినుకుమనే చుక్కల్ని మేఘాలు కప్పేస్తున్నాయి. గతుకులబాటలో బండి గబగబా పరుగెత్తుతోంది. బండిలో పిల్లవాని హీనస్వరం వినిపిస్తోంది. బండి ముందు చిన్నడు పరుగెత్తుతున్నాడు. ఎర్రన్న యెర్రిన్న అదిలిస్తున్నాడు.

'చిన్నా! నువ్వుకూడా బండ్లో కూచోరా' అన్నాడు యెర్రిన్న.

"ఎందుకయా! నా కాళ్ళలో కండ వుంది. ఎద్దు బక్కయిగదా! అటికంటే జోరుగా పరుగుకుతా!' అన్నాడు చిన్నడు.

బండ్లో బక్కయ్య మూలుగు వినిపించింది కొరుకు దిక్కుచూసి మీదచెయివేశాడు. యెర్రిన్న. చచ్చి స్వర్గానవున్న యెర్రిమ్మ జ్ఞాపకం వచ్చింది యెర్రన్నకు.

ఎర్రమ్మ పదిహేనేళ్ళకు కాపురానికొచ్చింది. ఇరవై యేళ్ళు భర్తతో కాపురం చేసింది. కాపురానికొచ్చిన ద్వాదశ వసంతాలకు ఆమె కడుపుకాసింది. బక్కయ్యకి పుడు తోమ్మిదేళ్ళు. ఏడాదిక్రితం భర్తనూ బక్కయ్యనూ వదిలి యెర్రిమ్మ వెళ్ళి పోయింది.

ఎర్రన్నది చిన్న వ్యవసాయం. బాలీ దాలని ఐతుకులు. కలో గంజో త్రాగుతూ కాలం వెళ్ళబుచ్చుతుంటారు. కొడుకు బక్కయ్య రోజూ పూళ్ళో వున్నబళ్ళోకి పోతుంటాడు. రెండు బక్కెడ్లను తోలుకొని పొలంపనికి వెళ్ళేవాడు యెర్రిన్న. అదేం మాయదారిరోగమో పదిరోజులుగా బక్కయ్య మూసినకన్ను తెరువడంలేదు. మూల్గు మానడంలేదు ఏకరకాల చెట్ల మందులు గ్రామంలోని నాటు వైద్యుల చేత పోయించాడు. ఇక మాచేత కాదని వారన్నాక, తానప్పుడప్పుడు సాయపడే రెడ్డి దగ్గర బండి అరుకొన్నాడు. తన బక్కెడ్లను కట్టుకొని బస్టీకి బయల్దేరాడు యెర్రన్న. పక్కింటి చిన్నడు సాయంగా వచ్చాడు.

ఎర్రిన్నవంకాంతురం బక్కడు. చిక్కిపోయిన బక్కడు. చిన్నారి బక్కడు.

కొడుకు దిక్కు మళ్ళోసారి చూశాడు యెర్రిన్న.

బండి బస్టీలో ప్రవేశించింది.

'డాక్టరిల్లుమెక్కడుంటుంది.యెర్రయ్యా' అడిగాడు. చిన్నడు.

"దగ్గరే వుంటది. ఆ పెద్ద రోడ్లోనే. బస్సుస్టాండు దగ్గరనేచూడు. ఆ యన సర్కారు డాక్టరువాడు. అదీగాకసర్కారు దవాఖానాకుపోతే ఈ మధ్య రాత్రిఅయన లేస్తాడా! వస్తాడా! చూస్తాడా! అందుకే ఇటు మళ్ళు. ఆ డాక్టరీ ఈ మ్యూలీ గారింటికి పోదాం" అన్నాడు యెర్రన్న.

బండి డాక్టరింటి ముందాగింది. మధ్య రాత్రి బస్టీ నిర్మానుష్యంగా నిశ్శబ్దంగా వుంది. డాక్టరు తలుపు తెరిచాడు.

దండంపెట్టి పిల్లవాణ్ణి డిస్పెన్సరీలోకి తెచ్చాడు యెర్రన్న. టేబుల్‌మీద పడుకోబెట్టాడు. డాక్టరు నిద్రమబ్బును దూరం త్రోసి పిల్లవాణ్ణి పరీక్షచేశాడు. పింట పెంట రెండింజక్షన్లిచ్చాడు.యెర్రిన్న దిక్కు జూశాడు. నలిగిపోయిన పదిపత్రా డాక్టరు చేతుల్లో పెట్టి దండం పెట్టాడు. యెర్రన్న. డాక్టర్ పిల్లవానికి గ్లూకోజ్ యెక్కించాడు. బక్కయ్యలో స్పృహలేదు.

గడియారం చూసుకొన్నాడు. డాక్టర్. ఎర్రన్న డాక్టరు దిక్కుచూశాడు. పేదవి పరిచాడు డాక్టర్. "డాక్టర్‌గారూ!"అంటూ కాళ్ళమీద పడ్డాడు యెర్రన్న. డాక్టరతణ్ణి లేవనెత్తి కుర్చీ తట్టాడు. లాభం లేదని తలవూపాడు.

'నా కొడుక్కు జీవగండన్నా పోనుకుంటా డాక్టర్!' అంటూ బయటకు పరుగెతాడు యెర్రన్న. బయట చిన్నడు. ఎడ్లకు మేతవేసి బక్కన నిలబడ్డాడు. ఎద్దు మేత మిట్టుకోడంలేదు.

'చిన్నా! నువ్వు బక్కయ్య పక్కనుండు-నెనిప్పుడే వస్తా' అంటూబండిలోని గొంగట్లో వున్న గ్లాసు తీసుకొని పరుగెతాడు బస్సు స్టాండు వైపు యెర్రన్న.

చిన్నడు డిస్పెన్సరీలోకి వెళ్ళాడు.

బస్సు స్టాండులో చిన్న హోటల్ తెరిచి వుంది. అందులో చిన్న డబుల్‌రొట్టె (కుల్చా) తీసుకున్నాడు. గ్లాసులో పాలు పోయించుకున్నాడు. డాక్టరింటి వైపు నడిచాడు.

పాపం బక్కడు యెంత విలవిల్లాడి పోతున్నాడో! ఆ 'యెర్రి' వాణ్ణి ఏలు నుంచో యెమో ఆలోకం నుండి. దాని తోందర చూడు - ఈలోకమంటె యేమ్ తెలియనోణ్ణి చిన్నోణ్ణి రమ్మంటుంది. ఈలోకాన్నంతా చూసిన తనను తల్చడమే లేదు. అది ఏలిన్నే మాత్రం నేను నాకొడుకును తోలానా! నేనన్నా వెళ్ళాగాని నా కొడుకు వెళ్ళడానికి వీల్లేదు. నాకొడుక్కేమయింది, డాక్టరుగారు ఇంజక్షనిస్తున్నారు బాగవుతది.

ఆ ఆలోచనల్లోపడి పరధ్యాన్నంలో మునిగి పక్క ఇంట్లోకి వెళ్ళాడు యెర్రన్న ఆ ఇంటి తలుపులు కూడా అప్పుడప్పుడే తెరిచారు. తాను మరో ఇంట్లోకి వచ్చానని తత్తరపడి బయటకు వెళ్ళబోతున్న యెర్రన్నమీదచూసి 'కొంగ పట్టుకోండి' అన్నాడా ఇంట్లోని వ్యక్తి. అంతే మరొకరొచ్చి యెర్రన్నమీద పడ్డాడు. ఇంట్లోని వాళ్ళంతా లేచారు. ఇద్దరు యువకులు మరో ముసిలాడు యెర్రన్నను చితుకబాదారు.

'నేను దొంగను కానయ్యా! డాక్టర్లిను కోని మీ ఇంట్లోకి వచ్చాను. ఇంగో చేతుల్లో-పాలూ-రొట్టె కొట్టొకండయ్యా... పిడిచి పెట్టండయ్యా...మరొళ్ళు పట్టుకుంటాను' అన్నాడు యెర్రన్న.

'దొంగికబట్టుకున్నందిలండ్డికొరుకుకున్న' అన్నాడు ముసిలాడు.

ఇద్దరు యువకులు చెవులు వాయించారు. వీపు మీద గుద్దారు. పొట్టలో తన్నారు. ఎర్రన్న కుడుచు గోడకు కొట్టుకుంది. నొసలు చిట్లింది. కిందపడ్డాడు. కొన్ని వాలు వొరికిన్లై. అయినా గ్లాసును జర్రగా పట్టుకున్నాడు. రొట్టెను వదుపలేదు.

'మీ కాళ్ళ మొక్కుతానయ్యా! డాక్టర్ ఆమ్యూల్ దగ్గరికి మా పిలగాన్ని తీస్కెళ్ళుమయ్యా వాడేమో చావు బతుకుల్లో వున్నాడయ్యా! నన్ను పిడిచి పెట్టండయ్యా! కాదాలంటే నా పెండ్ల రండయ్యా!' అన్నాడు యెర్రన్న.

'డాకరూ లేరూ. యాక్టరూ లేరు. వీణ్ణా కిటికీకి కట్టెయ్యండ్రా!బతకడు వెళ్ళి పోలీసు స్టేషన్లో రిపోర్టు ఇచ్చిరాండ్రా!' అన్నాడా ముసిలాయిన యువకులనుదేశిస్తూ.

ఓ యువకుడు తాడుతీసుకొని యెర్రన్న దగ్గరికి వెళ్ళి రెట్టబట్టుకున్నాడు. ఎర్రన్న లబోదిబో అని మొత్తుకున్నాడు. ఎల్లి పెట్టబోతున్న అతని కళ్ళముందు కొరుకే తిరుగుతున్నాడు. అదే సమయంలో ఆ దారిగుండా ఇద్దరు పహరా జవాన్లు పోతున్నారు. వారి ఇంట్లోకి వచ్చాడు. ఎర్రన్న వాళ్ళనుచూసి దండం పెట్టాడు.

'వీన్ని పోలీస్టేషన్‌కు పట్టుకెళ్లండి... మా ఇంట్లకు దొంగతనానికి వచ్చిండు' అన్నాడు ముసిలాడు.

"నేను దొంగను కానయ్యా! నా కొడుకును డాక్టర్ దగ్గరకి తెచ్చాను. ఆ ఇంట్లోకి పోయ్యి పొరపాటున ఈ ఇంట్లకు వచ్చాను. నన్ను నమ్మండయ్యా! ఇదిగో పాలూ-రొట్టె. కావుంటే నా యెండకి రండయ్యా! నా కొడుకును చూపిస్తాను" అన్నాడు యెర్రన్న.

యువకులు. పోలీసులు. యెర్రన్న. ముసిలాడు డాక్టరు ఇంట్లోకి పరిగెడారు. ఎర్రన్న వొళ్ళు హూనమయింది. నొసలు నుండి రక్తం స్రవిస్తుంది. అక్కడక్కడ దెబ్బలొచ్చినై. దెబ్బలకు రక్తం పేరుకుపోయింది. అయినా అందరికన్నముందుగా ఆత్రంలో కెలిరి దగ్గరికి పరుగెత్తాడు.

టేబిల్‌మీద బక్కయ్యపై రెల్లని బట్ట కప్పివుంది.

డాక్టర్ బుర్రపట్టు. ఏసుక్రీస్తు. గాంధీల బొమ్మలదిక్కు చూస్తున్నాడు. చిన్నడు నోట్లో బట్ట కుక్కుకొని యేడుస్తున్నాడు. ఎర్రన్న చేతుల్లోని పాలగ్లాసు బక్కయ్య శవంమీద పడింది. రొట్టె కాళ్ళక్రింద నలిగింది. పోలీసులు. యువకులు ముసిలాడు డిస్పెన్సరీనుండి బయటికి వచ్చారు

'నువు ముగ్గురు తాకారి నడవండి' అన్నాడో పోలీసు.

'వాణ్ణాలా చావబాదుతారా. మీ ఎవ చెప్తాం ఏసండి' అన్నాడు మరో పోలీసు

'ఏమింకవండి. తప్పు జరిగిపోయిందికి.. యెదరికన్నా తెలిస్తే తుప్పున వుమ్మేస్తారు. ఇంట్లోకి రండి' అన్నాడు ముసిలాడు.

అందరు ఇంట్లోకి వెళ్ళారు.

మమ్మల్ని వదిలి పెట్టండి' అన్నాడు ముసిలాడు పదిరూపాయలు తెచ్చిస్తా.

'ఈ ముష్టి పదిరూపాయలు లెవడికొద్దు వాలి... మీదు స్టేషన్‌కు నడవండి' అన్నాడు పోలీసు.

మరో ఇరవైతెచ్చి వాళ్ళ చేజుల్లో పెట్టి చేతులు పట్టుకున్నాడు ముసిలాడు. పోలీసులు బయటికి వచ్చారు. ముసిలాడు తలుపు మూశాడు.

అప్పుడే యెర్రన్న "బక్కయ్యకట్టె"ను తెచ్చి బండిలో పెడుతున్నాడు. చిన్నడు బండి కడుతున్నాడు. పోలీసులు వొకరి మొగాలొకరు చూసుకొన్నారు. తమలో తాము నవ్వుకొన్నారు. సందులోని సారా కొట్టువైపు సాగిపోయాడు.

బండిముందు చిన్నడు నడుస్తున్నాడు. బండిలో ప్రాణంలేని బక్కడున్నాడు. బక్కయెద్దు కమ్మీళ్ల వద్దిస్తూ చిన్నని వెంట నడుస్తున్నాయి. బండి వెనుక కొయ్యపట్టు కొని కీలుబొమ్మలా అడుగులు వేస్తున్నాడు యెర్రన్న.

కసిరెడ్డి కస్తూరి

గెతాడు యెర్రన్న. బయట చిన్నడు. ఎడ్లకు మేతవేసి బక్కన నిలబడ్డాడు. ఎద్దు మేత మిట్టుకోడంలేదు.

'చిన్నా! నువ్వు బక్కయ్య పక్కనుండు-నెనిప్పుడే వస్తా' అంటూబండిలోని గొంగట్లో వున్న గ్లాసు తీసుకొని పరుగెతాడు బస్సు స్టాండు వైపు యెర్రన్న.

చిన్నడు డిస్పెన్సరీలోకి వెళ్ళాడు.

బస్సు స్టాండులో చిన్న హోటల్ తెరిచి వుంది. అందులో చిన్న డబుల్‌రొట్టె (కుల్చా) తీసుకున్నాడు. గ్లాసులో పాలు పోయించుకున్నాడు. డాక్టరింటి వైపు నడిచాడు.

పాపం బక్కడు యెంత విలవిల్లాడి పోతున్నాడో! ఆ 'యెర్రి' వాణ్ణి ఏలు నుంచో యెమో ఆలోకం నుండి. దాని తోందర చూడు - ఈలోకమంటె యేమ్ తెలియనోణ్ణి చిన్నోణ్ణి రమ్మంటుంది. ఈలోకాన్నంతా చూసిన తనను తల్చడమే లేదు. అది ఏలిన్నే మాత్రం నేను నాకొడుకును తోలానా! నేనన్నా వెళ్ళాగాని నా కొడుకు వెళ్ళడానికి వీల్లేదు. నాకొడుక్కేమయింది, డాక్టరుగారు ఇంజక్షనిస్తున్నారు బాగవుతది.

ఆ ఆలోచనల్లోపడి పరధ్యాన్నంలో మునిగి పక్క ఇంట్లోకి వెళ్ళాడు యెర్రన్న ఆ ఇంటి తలుపులు కూడా అప్పుడప్పుడే తెరిచారు. తాను మరో ఇంట్లోకి వచ్చానని తత్తరపడి బయటకు వెళ్ళబోతున్న యెర్రన్నమీదచూసి 'కొంగ పట్టుకోండి' అన్నాడా ఇంట్లోని వ్యక్తి. అంతే మరొకరొచ్చి యెర్రన్నమీద పడ్డాడు. ఇంట్లోని వాళ్ళంతా లేచారు. ఇద్దరు యువకులు మరో ముసిలాడు యెర్రన్నను చితుకబాదారు.

'నేను దొంగను కానయ్యా! డాక్టర్లిను

మీ పిల్లలకి కాల్షియం శాండోజ్ ఎందుకు ఇవ్వాలి?



32 గట్టి పళ్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!

మీ పిల్లల యొక్క పళ్ళు, ఎముకలూ పెరగటానికి పెద్దలకన్న రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే పిల్లలకు రోజుకు కమ్మనీ, రాస్‌బెరీ రుచిగల కాల్షియం-శాండోజ్ 4-6 బిళ్ళలు యిస్తే చాలు. పళ్ళు గట్టిపడి ఎముకలు పటిష్టమవుతాయి. దానితోబాటు వాళ్ళకు విటమిన్ సి, డి, బి12 కూడా అందుతుంది.

ముఖ్య విషయం: కాల్షియం-శాండోజ్‌లో, మీ శరీరం దాన్ని ఉపయోగించుకుంటుందని డాక్టరు చెప్పే కాల్షియం గ్లూకోనేట్ ఉంది.

పెరుగుదలకు కాల్షియం
కాల్షియం తీసుకున్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న 4 రెట్లలో చాలా ఎక్కువగా పరిగారిస్తే శక్తియ పరిశోధన తేల్చి చెప్పింది.

SANDOZ

కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి

స్వార్థం

"యేం రాజు అలా దిగులుగా వున్నావేం"

ఖాన్యంలోకి చూస్తు ఆలోచిస్తున్నరాజు మాలతి మాటలు వినగానే వులికిపడి పలుకులు వినబడిన వైపు తిరిగి.

"ఆ! యేం లేదు. ఇవ్వాల మనసు కోలా వుంది" అన్నాడు.

"యేందుకో యీ కవితులాపికంతా మనసులో మననుండదట. యెప్పుడు యేదో ఆలోచిస్తానే, యేదో ప్రాసుకుంటూనే, యేదో పోగొట్టుకున్న వాళ్లలా విచారంగా కనబడుతారు" అంది మాలతి.

"అవును మాలతి నిజంగానే పోగొట్టుకున్నాను" అన్నారు. తలవంచుకొని రాజు విచారంగా.

యేందోగ" విచిత్రంగా కళ్ళుత్రిప్పుతు ప్రశ్నించింది మాలతి.

"ఉద్యోగం" అన్నారు రాజు.

"అంతేనా" నిటూర్చింది మాలతి.

"యేం అంత తేలికగా మాట్లాడుతున్నావు. ఉద్యోగం పోయిందన్న విచారకరమైన విషయంకూడ తేలికగా తీసి పారేస్తున్నావు" అన్నాడు రాజు.

"పోతే పోయింది వెదవ వుద్యోగం నువ్వూనూ. అది పోతే దాని అబ్బమరోటి దొరుకుతుంది. ప్రపంచంలో భారతీయులు ఆసియాఖండములోని ప్రదేశములనేగాక ఆఫ్రికా ఖండమునకు సమీపమునకుగల మెడిగాస్కర్‌కు వెళ్ళి యాత్రీకులుగూడ నాక్రమించుకొను నంతటి ప్రబలులై యుండిరి. క్రీ. పూ. బహుశ

క్రీ. శే. కొడిమేల భూమయ్య

240 సంవత్సరముల ప్రాంతములో ఆగ్నేయ కాలమందు బౌద్ధులెందరో ఇటటికి వచ్చినటుల మహాసంశయమున గలదు.

పాహియాను క్రీ. శ. 404 సంవత్సరంలో వి.ఐ.టి. యను దేశమునకు వచ్చినప్పుడవ్వట అందరు హిందువులే యుండినవి అని వ్రాసెను. కాశ్మీర రాజవంశమునకు చెందిన గుణవర్మ క్రీ.శ. 428లో నవ్వటికి వెళ్ళి యాత్రీపవురాజీన ఆమె కుమారుని మహాయాన బౌద్ధ మతావలంబులుగా మార్చెనట. నాటినుండియు సుమత్ర బౌద్ధ రాజ్యమయినది. ఆ కాలమున నవ్వట శ్రీ విజయమను రాజ్యము మిగులపేరు బడిసి యుండినది. మరియు దేశమునుండి వచ్చిన శైలేంద్ర వంశము వారి రాజ్యమున కధిపతులుగ నుండి విశేషముగ కీర్తివంతులయిరి. ఇచ్చట సంస్కృత వ్యాకరణమును, బౌద్ధగ్రంథములను చదువుటకు క్రీ. శ. 690లో వచ్చిన ఎల్. సింగ్ శ్రీ విజయమునకు మలయదేశము లోబడియుండెనని వ్రాసినారు. 7వ శతాబ్దమునాటికి భారతీయుల పలన రాజ్యము క్రింద సుమత్ర పలుకు బడిగల రాజ్యముగాను, నొకాలమున సుప్రసిద్ధముగ నుండెననుట నిశ్చయము.

సుమత్ర హిందూదేశముతో చాలా

(మిగతా 4వ పేజీలో)

"రసస్రవంతి" - "కావ్యసుధ"

చేశానో, మీకేం తెలుస్తుంది. ఈ పెదవ జీవితం నడుపుకోవడానికి. జీవనోపాధి కల్పించుకోడానికి. నాకాళ్లపై నేను నిలబడడానికి కనబడిన పెద్దమనుష్యులందర్ని అడిగాను. పనికిమాలిన పెదవల నెందర్నో పేరుకున్నాను. అంతెందుకు కలిసిన ప్రతి కుక్కను. గాడిదను అడిగాను" అన్నారు నిటూర్చుతు రాజు.

"అయ్యో! కవి కుక్కలు. గాడిదలు

(మిగతా 5వ పేజీలో)

పతంజలి యోగతత్త్వము

భారతీయ తత్త్వశాస్త్రమునకు పతంజలి యోగతత్త్వమొక అమూల్యమైన కానుక. అందుకే యోగతత్త్వశాస్త్రము పతంజలి యోగమనికూడా పేరు. సుప్రసిద్ధి గాంచిన పతంజలి యోగసూత్రము యోగతత్త్వశాస్త్రమునకు పునాది. యోగసూత్రముపై వ్యాసుడొక అమూల్యమైన సంగ్రహ వ్యాఖ్యానమును వ్రాసెను. ఈ సూత్రమునే యోగశాస్త్రమని లేదా వ్యాసశాస్త్రమనికూడా యందురు. ఈ వ్యాసశాస్త్రమునకే వాచస్పతి "తత్త్వవైశారది" యను నొక విశ్వసనీయమైన ఉపవ్యాఖ్యానము నొసర్చెను. భోజరాజువిరచితమైన "వృత్తి" "యోగమణి ప్రభ" లకు కూడా కొంత ప్రామాణ్యత లేకపోలేదు. ఇటులనే విజ్ఞాన భిక్షువుయొక్క యోగవార్తికము. యోగసార సంగ్రహములు చెప్పదగినవైనప్పటికి అవి చాలా ప్రఖ్యాతిగాంచినవనే చెప్పవచ్చును.

యోగశబ్దము అనేక అర్థములలో ఉపయోగింపబడినది. ముఖ్యముగా భగవద్గీతలో "యోగము" "విభాగము"నియు, ఋగ్వేదములో "బంధించు"దనియు అర్థములలో వాడబడినది. కాని యోగసూత్రప్రకారముగా "యోగము" జితేంద్రియ నిరోధమని పేర్కొనబడెను.

యోగములను చతుర్విధములుగా విభజింపవచ్చును. 1. మంత్రయోగము 2. లయయోగము. 3. హఠయోగము. 4.రాజయోగము. ఇట్టి చతుర్విధములైన యోగములలో పతంజలిది రాజయోగము. ఎందుకనగా అది చిత్తవృత్తి నిరోధము వలన సమాధిబొందు సాధనములను వివరముగా వికటీకరించెను. పతంజలి యోగసూత్రము క్రీ॥ పూ॥ రెండవ శతాబ్దమునకు చెందినదని కొందరు, నాల్గవ శతాబ్దమునకు చెందెనదని మరికొందరు అభిప్రాయపడిరి.

పతంజలి యోగతత్త్వము నాలుగుభాగములుగా విభజింపబడెను. 1. సమాధి. 2. సాధన. 3. విభూతి. 4. కైవల్యము. ఇందులో మొదటిది సమాధిలో లీనమగు పద్ధతిని వివరించును రావుననే దీనిని సమాధి పతిపుని పిలుతురు. సాధనపరధము క్రియా యోగములనూ తెలుపును. కాబట్టి దీనికి సాధన పతిపుని పేరు వచ్చెను. యోగధ్యానమునే అతీంద్రియ శక్తులను ఎట్లు పతనరుచుకోగలమో ఆ రీతిని వివరించునదే విభూతిపదము. చివరిది మాత్రము విముక్తి స్వరూప వివరణములను తెలుపును.

సాంఖ్య, యోగములపర్యాయ కొన్ని ముఖ్యభేదములున్నవి. అయినప్పటికి వీటి రెండింటికిగల సంబంధము చాలా నిగ్గు హితమైనదని చెప్పవచ్చును. కాబట్టి సాంఖ్యుల భావములను చాలావరకు యోగతత్త్వం నమ్మినది. యోగతత్త్వము చాలవరకు సాంఖ్యుల ప్రత్యక్షానుమాన శబ్దప్రమాణములను మూడింటిని జ్ఞానసాధనములుగా అంగీకరించెను. యోగతత్త్వము సాంఖ్యుల ఇరువదిఐదు తత్త్వములను అంగీకరిస్తూ, ఈశ్వరుడిని ఇరువదియారవ తత్త్వముగా ఒప్పుకొంటుంది. యోగాభ్యాసమువల్ల వివేకజ్ఞాన సముపార్జన కలుగుతుందని యోగశాస్త్ర వివరించును. అయితే మోక్షసిద్ధికి యిట్టి వివేకజ్ఞానము ఎంతో అవసరమన్న సాంఖ్య సిద్ధాంతమును యోగతత్త్వము అంగీకరించదు. యోగప్రాప్తికి మనో నిగ్రహమవసరమని కూడా యోగమంగీకరించును. భారతీయ తత్త్వశాస్త్రములోని ఆధ్యాత్మిక అనుభవములను పొందుటకు యోగాభ్యాసము చాలా అవసరము. దీనిని మిగిలిన తాత్త్విక సిద్ధాంతములు కూడా కున్నవి. ఉపనిషత్తులు, స్మృతి పురాణములు కూడా యోగాభ్యాసములను అంగీకరించినవి. అట్లువాకపోతే. బ్రహ్మ మూడు పురుషులుగా పేలుపడిన యోగి సిద్ధాంతములు అసంస్కృతములైన ధ్యాన తదితర విధానములుగా ఉండిపోగా వాటిని సంస్కరించి పతంజలి శాస్త్ర నిర్మాణమొనర్చి వలసిన అగత్యము ఏర్పడెను. మనిషి చిత్త శుద్ధిని కలిగియుండినంతవరకు తత్త్వశాస్త్రమును సంబంధించిన ఏ విషయమునయ

—ఆర్. వెంకటరెడ్డి

నను సరిగా అవగాహన చేసుకొనలేము. కాబట్టి హృదయ శుద్ధిలేనిదే తత్త్వశాస్త్రములోని సూక్ష్మ సత్యములను అవగాహన చేసుకోలేము.

యోగమనస్తత్త్వ సిద్ధాంతము

సాంఖ్య తత్త్వమను మహత్తు అనబడినదే యోగమునందు చిత్తమనీ, వేదాంతమున బుద్ధియని పలుకబడుటలు చెప్పబడెను. బుద్ధి, అహంకారము, మనస్సు అను ఈ మూడు చిత్తములోనివేయని భావింపబడెను. ప్రపంచములోని వస్తుగుణ భేదములననుసరించి చిత్తము రకరకములపాత్రలను పొందును. చిత్తమెప్పుడు మారుచున్న మన జ్ఞానములో మార్పురాదు దీనికి గల కారణము ఆత్మ మారకపోవడమేనని చెప్పవచ్చును. ప్రకృతియొక్క ప్రథమోత్పత్తి ఫలము చిత్తము. దీనిలో సత్వగుణము సహజముగా రజస్తమోగుణములను అణచివేయును. చిత్తము అచేతనమయినప్పటికి సన్నిధాన విశేషమగు ఆత్మ ప్రతిబింబము వలన చైతన్యము గలుగును. దీనివల్ల మనకు తెలియునదే మనగా చిత్తము పురుషునకు సన్నిహిత సంబంధమున్నట్లుగా స్పష్టమగుచున్నది. చిత్తము సర్వ వ్యాపకత్వమును గలిగియున్నదను అభిప్రాయములో సాంఖ్యులు ఏకీభవింపరు. కాని యోగతత్త్వ ప్రకారముగా చిత్తము సర్వ వ్యాపకత్వమును గలిగియున్నదేగాని యోగి సర్వజ్ఞుడగుటకు వీలు లేదనును. ముఖ్యముగా చెప్పవలెనన్న చిత్తము ఆకాశమువలె సర్వ వ్యాపకమై వుండి.

చిత్త వృత్తులను ఐదు భాగములుగా విభజింపవచ్చును. 1. ప్రమాణము, 2. విపర్యయము, 3 వికల్పము, 4 నిద్ర. 5. స్మృతి.

1. ప్రత్యక్షానుమాన శబ్ద ప్రమాణములను మీ మూడు జ్ఞాన సాధనములను యోగతత్త్వము అంగీకరించెను. ఇదేవిధముగా ఈ మూడు జ్ఞాన సాధనములను సాంఖ్యతత్త్వము పేర్కొనెను.

2. విపర్యయమనునది యథార్థ జ్ఞానమనాలదు. ఇట్టి జ్ఞానమును నిర్మూలించి విశుద్ధభావములను గుర్తించవలెను. అందుకే ఇది కేవలము భ్రాంతి, అనుమానాస్పదము లలో కూడుకొని యున్నది.

3. వికల్పమనునది అర్థములేని వివిధ శబ్దముల సమిదాయమేనని చెప్పవచ్చును.

4. చిత్త వృత్తులలో నాల్గవది చిత్రము. చిత్తములో తమోగుణ భారాధిక్యముచేతనూ జాగ్రత్సుప్త వృత్తులపై ఆధారపడిన మానసికి వ్యాపారమే నిద్రయనబడెను. సుప్తులేని నిద్రను సుషుప్తియనికూడా యందురు. ఎవరైనా గాని సుఖప్రదముగా నిద్రించి నిద్రలేచిన తర్వాత "నేను గాఢ నిద్రపోయితిని" చెబుతారు. అయితే నిద్రించినపుడు మనకెట్టి నిద్రకలిగినదో మేల్కొన్న తరువాత చెప్పడమే స్మృతి అందురు. కాని కొందరు తత్త్వశాస్త్రజ్ఞులు మాత్రము యిట్టి నిద్రాస్మృతిని ఒప్పుకోరు. అనేక గాఢనిద్రలో చిత్తము పనిచేయదని వారి వాదము.

5. స్మృతి: మనకు గలిగిన పూర్వానుభవములను ఎట్టి మార్పులేకుండా మరల జ్ఞాపకమునకు దెచ్చుకోవడమే స్మృతి యనబడును. ఈ విధముగా ఐదే చిత్తవృత్తులున్నవని చెప్పుకోవచ్చును.

యోగాంగములు

యోగ సూత్రప్రకారము యోగాంగములు అష్టవిధములు 1. యమ. 2. నియమ. 3. ఆసన. 4. ప్రాణాయామ. 5. ప్రత్యాహార, 6. ధారణ. 7. ధ్యాన. 8. సమాధులు అను ఎనిమిదిని యోగాంగము లందురు. వీటిని క్రమమైన ఉపాసనతో అభ్యసించినప్పుడే మనకు యోగమను ప్రాప్తించును. తృష్ణను జయించుట వలననూ, నిరంతరాభ్యాస బలము వలననూ మన చిత్తవృత్తులను అణచివేయ వీలగునని పతంజలి యోగము చెబుతుంది. అందుకే పతంజలి యోగమును, చిత్త వృత్తి నిరోధమంటాము. కాని వ్యాసుడు మాత్రము సమాధినే యోగమంటాడు. నిరంతరాభ్యాసము చేతనూ, వైరాగ్య సాధనము వల్లను మనకు యోగము సిద్ధించును. యోగసిద్ధివల్లనే దూరదృష్టి శ్రవణము, పరిచిత్తజ్ఞాన ప్రవేశము మున్నగునవి ప్రాప్తించును. లోలత, చపలబుద్ధి గలవారికి యోగము సిద్ధించదు.

1. యమ. అ. అహింస. ఆ. సత్య ప్రియత్వము, ఇ. అస్తేయ. ఈ. బ్రహ్మచర్యము. ఉ. అపరిగ్రహములు అను ఈ ఐదు కూడియమము అగును."సర్వదా సర్వదా సర్వ భూతానామ్ అనభిద్రోహ." అని యోగభాష్యమునందు స్పష్టముగా చెప్పబడెను. అనగా ఎల్లప్పుడు ఎల్లప్రదేశములందు అన్నిజీవులయెడ ద్వేషము లేకుండకుండుటే అహింసయొక్క ముఖ్యోద్దేశమని చెప్పవచ్చును. యమ నియమములలో ముఖ్యమైనదహింస యొక్కటనే చెప్పవచ్చును. మిగిలినవన్నియు దీనిలో అంతర్గతములైయున్నవి. అందుకే యోగశాస్త్రములో అహింసకు ఎక్కువ ప్రాధాన్యతయిచ్చబడినది. ఈ విషయముతో సాంఖ్య యోగ, బౌద్ధ, మరియు జైనదర్శనాలు ఏకీభవించును.

ఆ. యమ నియమములలో రెండవది సత్యము. ఎల్లప్పుడు సత్యమునే పలకవలెను. సత్యమునుగూర్చే ఆలోచింపవలెనని యోగసూత్రము చెప్పును.

ఇ. అస్తేయము యొక్క ముఖ్యోద్దేశమను ఇతరుల సంపత్తిని దురాక్రమణ చేయడము లేదా అనుచితరూపంగా అపహరించుట లేకుండుట అగును."సర్వదా సర్వదా సర్వ భూతానామ్ అనభిద్రోహ." అని యోగభాష్యమునందు స్పష్టముగా చెప్పబడెను. అనగా ఎల్లప్పుడు ఎల్లప్రదేశములందు అన్నిజీవులయెడ ద్వేషము లేకుండకుండుటే అహింసయొక్క ముఖ్యోద్దేశమని చెప్పవచ్చును. యమ నియమములలో ముఖ్యమైనదహింస యొక్కటనే చెప్పవచ్చును. మిగిలినవన్నియు దీనిలో అంతర్గతములైయున్నవి. అందుకే యోగశాస్త్రములో అహింసకు ఎక్కువ ప్రాధాన్యతయిచ్చబడినది. ఈ విషయముతో సాంఖ్య యోగ, బౌద్ధ, మరియు జైనదర్శనాలు ఏకీభవించును.

ఆ. యమ నియమములలో రెండవది సత్యము. ఎల్లప్పుడు సత్యమునే పలకవలెను. సత్యమునుగూర్చే ఆలోచింపవలెనని యోగసూత్రము చెప్పును.

ఇ. అస్తేయము యొక్క ముఖ్యోద్దేశమను ఇతరుల సంపత్తిని దురాక్రమణ చేయడము లేదా అనుచితరూపంగా అపహరించుట లేకుండుట అగును.

ఈ. బ్రహ్మచర్యము బ్రహ్మచర్యమనబడును. బ్రహ్మచర్యములో రతిక్రియ తప్పస్సరణ. వర్జ. స్త్రీలోలత. ఏకాంతవాసపరంతన యిత్యాదులువిసర్జనీయములు.

ఉ. పరిగ్రహ యమనియమము అపరిగ్రహము. అవసరమైన వస్తువులను ఇతరుల నుండి స్వీకరించకపోవడమే అపరిగ్రహము.

2. యోగాంగములలో రెండవది నియమము. అ. శుచి. ఆ. సంతోషము. ఇ. తపస్సు. ఈ. స్వాధ్యాయము. ఉ.ఈశ్వర ప్రణిధానము. దైవభక్తియను పీ ఐదు నియమములను సర్వజనులు తప్పక సత్యసింపవలసి యున్నది.

అ. శుచి రెండు విధములు: 1.బాహ్యశుద్ధి. 2. అంతశ్శుద్ధి. ఇందులో బాహ్యశుద్ధికంటే అంతశ్శుద్ధి చాలా ముఖ్యమైనది. ప్రతినిత్యము జలస్నానము చేయుట. రుచి మరియు శుచికరమైన భోజనపదార్థములను గైకొనుటవల్ల వచ్చునదే బాహ్యశుద్ధియనబడును. దయ, మైత్రి, సంతోష స్థయిర్యముల ద్వారా రాగద్వేష, అస్థిర, మాయ, అసూయ మున్నగు మలినములను చిత్తము నుండి తీసివేయడమే అంతశ్శుద్ధియనబడును. అందుకే పాపములను ద్వేషించి, మనమైత్రీ రహితులమై ఇతరుల దుఃఖముల నార్ద్రహృదయముతో స్వీకరించవలెను.

ఆ. ఇక పీ కష్టములేకుండా దానంతటదే సునాయాసముగా ప్రాప్తించే దానినే సంతోషమనెదరు.

ఇ. ఆకలిదప్పులను శీతోష్ణములను సహించుట, చాలా కాలమువరకు ఒకేరీతి మార్పుచేయుట,నిలబడుట, మౌనముదాల్చుట

(మిగతా 5వ పేజీలో)

ప్రాచీన భారతీయుల వలసరాజ్యాలు

ప్రాచీన భారతీయులు తమ పట్టణాన్ని సంస్కృతి, సత్యతలను అభివృద్ధి పరచి,తమదేశమునకేగాక విదేశములందు గూడ తమ నాగరికతను, సంస్కృతి, సత్యతలను వ్యాపింపజే

పతంజలి యోగతత్వము

(3వ పేజీతరువాయి)

పొందడంద్వారా మనకు ఇప్పటికి ప్రకటించి తెలియదోపడమనునికి తమస్సులో కొట్టుకుని యున్నవి.

ఈ. ఎల్లప్పుడు శాస్త్రపఠనము, సంతోషజనకమగు స్వాధ్యాయమనబడును. యోగము నిత్యనియమగోచరమగు వీనిని ప్రతిక్షణము అనుష్ఠింపవలెను. ఈ నియమాలన్నియు మనలను ఇహపరసుఖవాంఛ నశింపక శుద్ధవైరాగ్యము కలుగును.

5. ఆసనము:- ఆసనములనేక రకములని భాష్యకారులు వివరించిరి కాని అందులో కొన్ని మాత్రమే ముఖ్యమైనవనిచెప్పవచ్చును. అవేవనగా పద్మాసనం, వీరాసనం, భద్రాసనము, స్వస్తికాసనము లని అనుభవజ్ఞులద్వారా నిర్ణయింపబడినవి. ఆసనములో శరీరకంపనము గాని, మనశ్చాంచల్యముగాని ఉండకూడదు. చిత్తమునలవరిచే శరీరమును నరియగు నిద్రహక్కులోనికి తెచ్చుట చాలాముఖ్యమైనదని చెప్పవచ్చును. కాబట్టి నరములు పుష్టికము జనింపచేయుటకు భోజనపానీయములను స్వీకరింపవారాదని చెప్పబడెను. ఇట్టి ఆసన ధ్యానమువల్ల నిరుపమాన సౌందర్య, మానసిక బలములు లభించును. ఒక్కమాటలో చెప్పవలెనన్న యోగము దేహమును నిగ్రహింపుమనునుగాని నిర్మూలింపమనదు.

4. ప్రాణాయామము:- ప్రాణాయామముచే చిత్త ప్రసన్నత గలుగును. చిత్తమును ప్రసన్నమొనర్చుట గాబట్టే ప్రాణాయామమనునయోగమున కొంతప్రాముఖ్యమీయబడెను. ప్రాణాయామమను వ్యాయామమును మూడు విధములుగా విభజించవచ్చును.

1. పూరక. 2. కుంభక. 3. రేచకములు పూరకములో ఊపిరిలోనికి తీసుకోవడం, అట్టిఊపిరిని ఊపిరితిత్తులలో కొంతకాలము వరకు ఆపడమును కుంభకమంటారు. యిక రేచకములో ఆ వాయువును నెమ్మదిగా బయటకు వంపించడం జరుగుతుంది ఈ మూడింటి కెంతెంత సమయమన్నది నిశ్చితమైనది. పూరక, కుంభక. రేచకములో సమయము 1, 4, 2, అనుహితములలో నుంటుంది. యిట్టి ప్రాణాయామమువలన గుండె బలము, క్రియాశక్తి కూడా పెంపొందుతుందని వైద్యులంగీకరించిరి. ప్రాణాయామముద్వల్ల ఏకాగ్రదృష్టి సంపరచుకొన వీలగును. ప్రాణాయామఆరోగ్యప్రదమని, ఇంకా కొన్ని సమయములో భావపరవశతయు గలుగవచ్చునని కొందరు తలంచుచున్నారు. ప్రాణాయామమొక పెద్ద తపస్సని చెప్పబడెను. ఈ ప్రాణాయామఘటే మనస్సులో నున్న మలినములన్ని నశించి ఉత్కృష్ట జ్ఞానముదయించును. దేహార్ద్యాయి లేనివారు ప్రాణాయామము వ్యాయామము ఎక్కువగా చేసిన ప్రమాదము సంభవించవచ్చును. కాబట్టి యిట్టి అభ్యాసమును అనుభవజ్ఞులైన గురువుల ప్రత్యక్షములో నేర్చుకొనవలయును.

5. ప్రత్యాహార ము:- ప్రత్యాహారమనగా బాహ్యవస్తువులనుండి వచ్చు సర్వ ప్రేరణములను దూరముచేసి మనస్సును దృఢ సంకల్పంతో వశపరచుకొనుట. యిట్టి స్వవశమైన మనస్సు చంచలోద్రేకములను, వ్యర్థాలోచనలను తరిమివేయును. ఈ సమయములో బాహ్య విషయములపై మనస్సు లగ్నము కాదు. నిజమునకు, ఇంద్రియములను లొంగదీసుకోవడమన్నదే కష్టమైనపని. యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహారములను బహిరంగ సాధనములని, ధారణ, ధ్యాన, సమాధులను అంతరంగ సాధనములని పిలుతురు. బహిరంగ సాధనములు సహకార సూత్రములేగాని యోగాంగములు కావని చెబుదురు.

6. ధారణ:- చిత్తమును ఏదైన ఒక వస్తువుపై కేంద్రీకరించుటే ధారణ మనబడును. అట్టి వస్తువు శరీరక అంతరంగికమైన లేదా బాహ్య ప్రవృత్తమైన కావచ్చును. నాభి, హృదయము, నాసికాగ్రము, జిహ్వాగ్రము, భ్రుకుటి మధ్య లేదా ఏ యితర అంగములపైనైనాగాని లేదా బాహ్య ప్రవృత్తమైన దైవప్రతిమ మన్నగు వాడిపై చిత్తము కేంద్రీకరింపబడును. కాబట్టి చిత్తమేదో నొక వస్తువుపై మాత్రమేగాక ఇతర వస్తువులపై ధ్యానధారణముండదు. సాధారణముగా ఎవరి జీవితంలోనైనాగాని ఎన్నో ఆలోచనాభావాలువచ్చి క్షణకాలంలోనే అంతర్ధానమౌతుంటాయి. అందుకే భావములను ఏకధారగా యుండునటుల చూడటమే ధ్యానమనబడును.

7. ధ్యానము

చిత్తవృత్తిని యితర వస్తువులనుండి మరలింపజేసి ఏకాగ్రతతో ఏకధారగా నొకే వస్తువుపై చాలకాలము వరకు చిత్తమును కేంద్రీకరించుటయే ధ్యానమనబడును.

8. యోగాంగములలో చివరిదినమాధి: సాధారణముగా సమాధిలో "నే" నను భావము లేకుండా బాహ్య ప్రపంచములో "నే"నుకుగల సంబంధము విడిపోవును. ధ్యానము సమాధిలో సంతమగును. సమాధి అంతమైన తర్వాత పుడుపుడు తన నిజస్థితిని పొందగలదు. సమాధులనేక రకములుగా నున్నవి. అందులో సంప్రజ్ఞాత, అసంప్రజ్ఞాత సమాధులే ముఖ్యమని చెప్పవచ్చును. సమాధిలో చాలా కాలంవరకు పరిగ్రహిస్తిలో నుండుటయే సంప్రజ్ఞాత సమాధియనబడును. ఈ సమాధియందు జ్ఞానికి జ్ఞేయము తెలియును. సంప్రజ్ఞాత సమాధి అరు ప్రకారములుగా ఉండును. సవితర్క, నిర్వితర్క, సవిచార, నిర్విచార, సానంద, సాస్మితములని నిలవు. సంప్రజ్ఞాత సమాధిపరిణామంతా అసంప్రజ్ఞాత సమాధిలో నిర్వికల్పస్థానముండదు. పరిపూర్ణ నదీన్ని అసంప్రజ్ఞాత సమాధి. అసంప్రజ్ఞాత సమాధిలో నన్ని సంస్కారములు నాశనమొందునని భోజుడు "భోజవృత్తి"లో చెప్పగా, సంస్కారములలయునని వ్యాస వాచస్పతులు అభిప్రాయపడిరి. అసలు వ్యాసుని మాటలో చెప్పాలంటే యోగము యోగము వలననే తెలియునని, యోగిజ్ఞాన ఎరిగితే కలుగుతుంటోవారు యోగము సంబంధ్లల్లు చిత్తాంతిని పొందుదురని చెప్పినారు. ధారణ, ధ్యాన సమాధులు నీ మాటింటిలోనే పవయుమువి జొప్పించినపుడు దానికి సంయమమని పేరుంటుంది. యిదే సంప్రజ్ఞాత సమాధి మెట్టు అంతరంగ సాధనములని.

ఇట్టి అష్టాంగ యోగానుష్ఠానముద్వారా చిత్త మలినములు నష్టమగును. తత్ఫలితముగా జ్ఞానము కూడా ప్రాప్తిస్తుంది. క్లేశము, అవిద్య, అస్మిత, రాగద్వేషాలు అభినివేశములు నష్టమైపోయినప్పుడు చిత్తము యొక్క సత్త్వము స్వచ్ఛమై ప్రకాశమానమై నొందును. యోగాంగముల సత్ఫలితంవల్ల చిత్తములోని మలినములు దూరమై ప్రకృతి-పురుషులయందు వివేకజ్ఞాన ముదయించును.

దేవుడు

సాంఖ్య తత్త్వములో లక్షకరను నిరూపించలేదు. అందులో దేవుడిని గూర్చి కొన్ని పరస్పర విరుద్ధభావములున్నవి. కాని దేవుడు లేదని నిరూపించినట్లులేదు. సాంఖ్యము నాస్తికమగాదు. మరొకవైపు దేవుడున్నాడనుటకు సరియగు కారణమేదీ లేదని చెప్పును. కాని యోగము సాంఖ్యము వలెగాక దేవుడిని యిరువదియారవ తత్వముగా సంగీకరించెనని చెప్పబడెను. పతంజలి భావములో దేవుడెట్టివాడో చెప్పుటంతా సులభసాధ్యము కాకపోయినప్పటికి యోగధ్యానమునకు మాత్రము దైవభక్తి ఎంతో అవసరమన్న భావముతో పతంజలి దేవుని అంగీకరించెను.

1. ఈశ్వరుని (God) అస్తిత్వాన్ని అవిచ్ఛిన్నతా సిద్ధాంత (Law of continuity) ప్రకారముగా రుజువుచేస్తాడు పతంజలి. అదేమంటే పరిమాణములో పెద్ద చిన్న అనే భేదాలుంటాయి. అన్నిటికంటే పరిమాణములో పెద్దగా వుండేది ఆకాశమనీ, చిన్నగా వుండేది పరమాణువు అని చెప్పవచ్చును. ఇదే విధంగా జ్ఞానములో కూడా భేదాలుంటాయి. అంటే ఈశ్వరునిలో గొప్ప జ్ఞానముంటుందని అందుకే ఈశ్వరుడు సర్వజ్ఞుడని చెప్పబడెను. 2. శబ్ద ప్రమాణముద్వారా కూడా ఈశ్వరుడున్నట్టుగాబోధపడుతుంది. దీనికి సాక్ష్యము వేదములనే చెప్పాలి. వేదములు ఈశ్వరస్తుతి చేసినవి. వేదము లసత్యము చెప్పవు చెప్పవు. కావుననే వేదములను ప్రమాణములని చెప్పుదురు. వేదములు ఈశ్వర కృతములని కావుననే ఈశ్వరుని అస్తిత్వమును వేదములు ప్రస్ఫుటము చేయును. అందుచే వ్యాసుడు వేదములను పరియు ఈశ్వరునికి గల సంబంధము చాలా పురాతనమైంది నును. 3. పతంజలి ఈశ్వరుడొక విశేష మూర్తియేగాని ప్రపంచమును సృష్టించలేదనును. ఎందుకనగా కరుణామయుడగు ఈశ్వరుడు దుఃఖభరితమగు నీలోకకర్త కాజాలడు. ఈశ్వరుడు కేశ, కర్మ, విపాక, పరియు అశేషకలితుడుగా ఉంటాడు. ఈశ్వరునిలో క్లేశ, అజ్ఞాన, అహంకార, రాగద్వేషాలు మృత్యుభయము లుండవు. ఇతడు పుణ్యపాపాతీతుడై అప్రమేయానందము ననుభవించును. శుద్ధ-అశుభ కార్యాలకు కర్తకాడు. దాని యోగసిద్ధి మార్గములో తన భక్తులైన వారి కెట్టి అడంకములు రాకుండా సాయపడగలడు. తన భక్తుల మోక్షసిద్ధిపథములో సాయపడునుగాని, యాతనే మోక్షము నాసగడు. ఈశ్వరునిలో స్వార్థపరత్వము, రాగములు లేవు. ఈతడు పరమాత్మస్వరూపుడు అందుకే యోగాధ్యానమున ఈశ్వరునికి కేంద్రస్థాన మీయబడెను. ఇంకనూ, మన ధ్యానము నేకధారగా నొకేవస్తువుపై చాలాకాలమువరకు నిలుపవలెను. అట్టి ధ్యానమునే ఈశ్వరునిపై కేంద్రీకరించి అహంకారములను నిర్జించి సహృదయులపై మనసులొసంగవలసిన అవసరమున్నది. అందువలనే యోగమునకు ఈశ్వరుడవసరమని చెప్పవచ్చును.

యోగతత్వము కొన్ని నిందలకు గురిమైన తత్వశాస్త్ర విధానమున యోగమొక క్రొత్త పంథా ననుసరించడమేగాక కొన్ని సమయములలో నది ఉపస్థానము నాక్రమించినదనే చెప్పవచ్చును. కొంతవరకు యోగతత్వము తీవ్ర విమర్శకు గురిమైనా వేదము లిశ్వర కల్పితములనీ, ఇంకా అవిచ్ఛిన్నత సుప్రసిద్ధ సిద్ధాంత ప్రకారముగా నీశ్వరాస్తిత్వమును స్థాపించిన యోగదర్శన పద్ధతి ఎంతైనా కొనియాడదగినదే. యోగములో ముఖ్యంగా ధారణ ధ్యానములు. అనన ప్రాణాయామములు మనిషి మానసిక శక్తులలో కొన్ని శక్తులను దెచ్చును. కాబట్టే తత్వశాస్త్ర ఉద్ధాటనకు యోగశాస్త్రమొక మైలురాయి చెప్పడంలో జంకవలసిన పనిలేదు.

స్వార్థం

మాలతి

"ఆ అయితే" మళ్ళీ ప్రశ్నించాడు రాజు

"భగవంతుడే బాధపడే వాడైతే వాడేం అడుగుతాడు చెప్పుమన్నాను"

"తప్పు మాలతి, భగవంతుని అలా అనకూడదు ఆయన సర్వాంతర్యామి ప్రతి పని చేయించేది వాడే, చేసేది వాడే, మనిషి లోని మంచి తనానికి రూపం వాడేకదా! మనం చేయించుమని తన పుత్రులంఅయినా పంపించినట్లు ఆడి పాడించినట్లు పాడి యీ ప్రపంచమనే నాటక రంగం నుండి నిష్క్రమించే వాళ్లమే"

"యీ ప్రపంచమే వొక నాటకమా, ఆ భగవంతుని గురించి చెప్పేదంతా బూటకమా మనకి తెలుసు, మానిన వారెవరు, అరనిన వారెవరు"

"విధి విలాసం" అర్థం చేసుకోవడం చాలా కష్టం" అన్నాడు రాజు.

"అర్థం కాకుండా పచ్చి నష్టం" ప్రశ్నించింది మాలతి

"అది వొకరకాలకి యిష్టంగా అధారపడి వుంటుంది. ఆ నష్టం కష్టాల గురించిమనకెందుకు అగుపిస్తుంది, నీకిప్పుడు ఏగేమిటో తెల్సుకో పద్దువా?"

"ఏనంటా యేంలేదుకాని ..." అని చెప్పింది మాలతి

"ఆ:...దాని" అడిగాడు రాజు.

"యీ వార పత్రికలో చదువు" రాధ అనే అమెకు అంకితమిచ్చిన కథ నండించి చూపావా" అడిగింది మాలతి.

మొగిలి గంతేశాడు రాజు "ఆ దేవీ నాకసు.. నాకసు పత్రికల్లో పడిందా. నేను...నారాధకంకితమిచ్చినకథపడిందా" ఆనందంతో అడిగాడు రాజు.

"ఆ.. ఇదిగో" అంటు పత్రిక విప్పి చూపించింది మాలతి

"అమె మొహంలో అనూయ లక్షణాలు తారాడుతున్నాయి. వారగా చూస్తు." రాజు యీ సంతోష సమయంలో నాకో మాట అడగాలనిస్తుంది" అంది మాలతి

"దేమిటా మాట మాలతి. నీవడిగితే కాదంటా " అన్నాడు

"అదేరాజు, నీ యెదలో పదిలమైన మమురాధను సృజించిన ఆ "రాధ" యెవరో తెలుసుకోవాలనుంది"

"ఓహో: అరాధన:"

"అదేమన్న అర్థం చేసుకోవాలనే మగాడికి ఆ స్త్రీ అనలు యెన్నటికీ అర్థంగా పనే నిజాన్ని నరూపించిన ఆ బలేఅరాధ, స్త్రీని అర్థం చేసుకోకుండా ప్రేమించ గూడదని, ప్రేమించిన పరిస్థితుల నర్థం చేసుకొని, ద్వేషించమనని పాటంనేర్పిన మహనీయే ఆ రాధ. నిన్ను ప్రేమించే వాళ్లను, నీలో ప్రేమించ బతాలని కోరుకునే వాళ్లను, అనురాగం పంచి పెట్టమని ప్రాధేయపడే వాళ్లను, దగాచేయకుమని హెచ్చరిక చేసినది. ఆ రాధే"

"అయ్యో రాత, అందుకే అంటారేమో 'ఆశించడం మగాని లక్షణమని, అందకుండా పోవడం ఆడ లక్షణమని"

ఆ.. అందనిదాన్ని ఆశించడమే నేనూ చేసిన పొరపాటు మాలతి"

అందుకే అంకితం చేశావుగా "అనురాగ రాధకు అనురాగంలో రాజు" అని అంది మాలతి వెగటుగా

"అమె నాకు దూరమైన అనురాగం మాత్రం కాలేదుకదా, అందుకే అంకితమిచ్చాను. నేం తప్పా?" ప్రశ్నించాడు రాజు

"ఇచ్చుకొండి, యిచ్చుకొండి, అంకితమిచ్చే వారు. పుచ్చుకునేది రాధ, మధ్య నాకేందుకు బాధ" అంది నిర్వికారంగా మాలతి

"చివరకు నాకు మిగిలేదేనీ యీ ఒంటరాలే, దక్కేదేనీ ఒంటరుదులే" అంటు నిట్టూర్చాడు రాజు.

"మాకు మాలతి, అమె నాకు పక్కనున్నా అమెనాలో సృజించిన మధుర రాధనే నన్ను కవిగా నిలబెట్టగలిగింది. అందుకే అమెకు నేనెంతో ఋణపడి వున్నాను. అందుకే ఆ కథ నామెకే అంకితమిచ్చాను"

"అనురాగం పంచి పెట్టమని కోరితే, బాగా హామీనిచ్చి అందించిన అమెను నీవు ప్రేమించినావంటే, యింకా ప్రేమిస్తున్నావంటే నిన్ను మెచ్చుకోవాలి. నీ ప్రేమను గౌరవించాలి. కాని రాజా, అమె నిన్ను ప్రేమించిందా. ప్రేమించలేదో: నీవు తెల్సుకోలేదు. అమె ఏలాగో మోసపోయినా నాసంగా ప్రేమించిందేమో, అందుకే నిన్ను నీ ప్రేమను నిరాకరించిందేమో" అంది మాలతి

"కాదోయి మాలతి, నీవన్నదే నిజం కాదోయి. అమె మోసపోయినా అరాధించింది అంటారో వొకరుదయిత

"పురుషులు మంత తక్కువవారైనా స్త్రీలు వొక పట్టాన ప్రేమించలేనిప్రేమించినా నిజం వాళ్ల దోటిలో బయటపడ కుండుంటుంది" ప్రశ్నించి అయిత్రాసింది అక్షిరాల నిజం"

"నీకాలికి స్త్రీ హృదయం మెక్కడిదీ: మరొకరు వాళ్లకర్థంచేసి తప్పు, వొక నేళ వాళ్ళంటూ వొకటుంటే అదే గోరికల మధనో వుంటుందిగాని దేనే పాటిపై వుండవనుకుంటా"

"అయ్యో మహానుభావా అందరి అవాళ్లనీ రాధలా హృదయం లేని వాళ్లనాదు ప్రేమించే వాన్ని నిరాదరించేవాళ్లనాదు. మొదటే మక్కువ మొగంపెరుగనివాన్ని భర్తగా అంగీకరించాలనుకోదు"

మందహాసం చేశాడు రాజు.

"అయినా రాజా తెలియక కడుగుతాను అమెలో దేం చూసి అంతగా అరాధించావు. అస్తినా అందాన్నా" ప్రశ్నించింది మాలతి.

"అనికాదు. అందంకాదు గుణం. అమె గుణం చూసి, అమె గుణపతి.

(మిగతా వచ్చేవారం)

ప్రోస్టరోగులకు ఉపశమనకరమైన మా ప్రమాదరహిత అంగం పిన్ను అమర్చి వాడితే అసంతృప్తి. ఖర్చు దృష్టిచే నవుంటే కత్తుడు పెట్టకుండా వాడుకోవచ్చు. పోస్టుద్వారా మాకు వ్రాయండి. ఉచితంగా పంపబడును. పరిశీలించి (బుక్) మాత్రే వ్యాపారం లభిస్తేనే చేయండి పరిశీలించి డబ్బు పంపండి: పోర్ట్:551. మీరాబాదు పోస్టు తెలంగాణ 9-3. కిషాడీ స్ట్రీట్ మద్రాస్-17

అత్యంతాధునిక పద్ధతిలో పరికరాలతో నికృష్టంగా చేయబడును. సుమారు 10 సంవత్సరాల నుండి వేలకొద్దీ రోగులు వెంటనే ప్రత్యేక గాంధిగా డా॥ కె.వి.ఎం.ఏ. సంప్రదించి కొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అర్జంటు కేసుల పరిష్కారంలో 12 గంటల సమయం చాలును చేరలు ఉ॥ 9-00 నుండి రాత్రి 9-30

రాజా డిస్పెన్సరీ

స్టేషన్‌రోడ్, కాచిగూడ, ప్రధాన పోస్టు హైదరాబాద్-27 ఫోన్: 52519

Khan & Sons)



36వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం హైదరాబాద్ 1976 జనవరి 1నుండి ఫిబ్రవరి 10వరకు

ఇండియాలో బలమైన వ్యవసాయాధిక క్షేత్రం గల ప్రదర్శనం స్టాల్స్‌కు సంబంధించిన వివరాలు పంపబడిన అప్లికేషన్లు 30-11-1975 ప్రాస్పెక్టస్‌లు ఎగ్జిబిషన్ ఆఫీసులందు పొందవచ్చును

వ్యవసాయ వారులారా త్వరపడండి !

పిత్తలాలు నాణ్యత నీజము మన్నిక ఎక్కువ ఇవి : అధిక పంటకు అత్యధిక దిగుబడి నిచ్చే 'మిర్చి' రకాలు పరీక్షించుకొనుటకు పిత్తలాలు (1) తెల్లహంస (2) సి 12829 (3) ఆర్ సి 4-11 ఎల్ 5.లో పాకెట్ రు 2/- మిరియు సాధారణ ఆర్ ఆర్ 21 ఎల్ 8లో పాకెట్ రు 2-00/ లకు కొనుగోలు చేయండి.

సంప్రదించండి :

వెంకర్స్ విష్ణుసీడ్స్ సప్లయింగ్ కంపెనీ

7-1-81/1. అమీర్‌పేట్, హైదరాబాద్-500016

ఫోన్: 37498

మీకు దేనికి కావలెనో వ్రాయండి :

(ఆర్. 5796)

హైదరాబాద్ టెలిఫోన్స్

1-9-1975 నుండి కొత్త టెలిఫోన్ కనెక్షన్లు పంపబడ్డాయి. 28-8-1975 తేదీ భారత ప్రభుత్వ గెజిట్ ప్రకటన నెం. జి. ఎస్. ఆర్. 408(ఇ) ప్రకారం కింద స్లాబ్‌లు సవరించిన ప్రకారం అద్దెలు క్రింద చెల్లించవలెను.

(1) బిజినెస్ పర్పస్ క్రింద కనెక్షన్లకు రు. 5000/-

(2) సాధారణ, ప్రత్యేకప్రయోజనాల క్రింద కనెక్షన్లకు రు. 1000/-

డిపాజిట్ చెల్లించిన తేదీ నుండి పాలసీంధించి టెలిఫోన్ పంపాలనుకు తేదీ వరకు అంతకుముందే కాలానికి పట్టి ఇవ్వబడును. ఈ పట్టి స్టేట్‌మెంట్ అప్లికేషనులో పేర్కొన్న డిపాజిట్లను బట్టి సంబంధించిన ఇచ్చే పట్టి రేటు ఇవ్వబడింది. డిపాజిట్ చేయదలచిన పూర్తి అయిన నెలలకు అనుగుణంగా పట్టి రేటు పొందుపరచి పట్టి చెల్లించవలెను.

పరిశ్రమలకు సంబంధించిన టెలిఫోన్స్, టెలిఫోన్ డైరెక్టరీ హైదరాబాద్-500003 నుండి ప్రతి రు. 10/- చెల్లించి కొనవచ్చును. హైదరాబాద్ పరిశ్రమల సర్టిఫికేట్ అప్లికేషన్ ఫారాలు డిపాజిట్ చెక్కులు అప్లికేషన్ డిమాండ్ నోటు కమర్షియల్ ప్రదేశం పంపించండి.

అప్లికేషన్ డిపాజిట్ చెల్లించిన తేదీ నుండి పరిశ్రమ రిజిస్ట్రేషన్ అయినట్లు అవుతుంది. పరిశ్రమదారులకి రిజిస్ట్రేషన్ నెంబరు పంపించబడును.

31-8-75 తేదీకి వెయిటింగ్ జాబితాలోనున్నట్టి పరిశ్రమదారులు కూడా అప్లికేషన్ డిపాజిట్ చెల్లించినట్లు వారికి డిమాండ్ నోటు పంపబడినది. డిమాండ్ నోటు అందిన తేదీనుండి మూడు నెలలోపు చెక్కు చెల్లించకపోతే రిజిస్ట్రేషన్ రద్దు చేయబడును. 1-9-1975 పూర్వం రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించిన రు. 10/- కలిపి మిగిలిన మొత్తం ఇవ్వబడును. చిత్త గుమస్తాలోపు డిపాజిట్ చెల్లించిన వారికి వెయిటింగ్ జాబితాలో నీయబడుతుంది.

డిస్ట్రిక్ట్ మేనేజర్ టెలిఫోన్స్

హైదరాబాద్-500003

మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్నభాగం ఉంది





హనీబీ బ్రాందీ చవిచూడండి. ఒక్కసారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి

హనీ బీ బ్రాంది

మార్కెట్ చేయువారు హెర్బర్ట్ సన్ లిమిటెడ్

ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంచిక

ఆదివారం 23-11-1975

స్వార్థం

(గతవారం తరువాయి)

"హరే రామా! నీతో పెద్ద చిక్కు వచ్చిందే! ఎవరు చేసుకుంటే నీకేం? నీదారి నీవు చూసుకొని నీకు నచ్చిన పిల్లను చేసుకొని కాపురం చేయండి లేదా మక్కు మూసుకొని మునిలా "రాధా రాధా" అంటూ జపం చేయండి అంటూ విసురుగా కుర్చీనుండి లేచింది మాలతి వెళ్ళిపోవడానికి

అరె బాపురే! యీమెకు నాకన్నెక్కువగా కోపమున్నట్టుంది అనుకుంటూ "ప్లీజ్ కూర్చోండి" అన్నాడు మెత్తగా పైకి రాజు

"యెందుకు ఇంకా రాధ గురించేమైనా చెబుతావా? చి లి పి గా ప్రశ్నించింది పోరగాచూస్తూ మాలతి!

'అప్పుడే యింకేమైంది రాధ కథ. యిప్పుడేగా మొదలైంది" అన్నాడు ఆమె నడికించాలనే తలంపుతో రాజు

'అయ్యారాజుగారు! నీరాధకోదండం!!! నీకో నమస్కారం!!! నీ కథకో నమస్కారం! నాకు సెలవిప్పించండి వెళ్ళిపోతాను" అంది మాలతి

'యేం! బోరుకొడ్తందా?

"బోరు కాదుసార్ మరోపారికొంత కథను మిగుల్చుమని" అంది నవ్వుతూ

'అప్పుడే వెళ్ళిపోతావా?' దీనంగా అడిగాడు రాజు

"మళ్ళీ నా రాధ, నా రాధ, అన్నావా అంటే చెప్పకుండా, చేయకుంటానే వెళ్ళిపోతాను' అంది బుంగమూతిపెట్టి మాలతి

మా మంచి మాలతివి కాదూ, కొద్దిసేపు కూర్చుందుపు" అంటూ బుజ్జగిస్తూ చేయి పట్టుకొని కూర్చోబెట్టాడు.

'నాకు తెలియ కడిగితాను అసలు రాధ నీకేమైన మందు పెట్టిందా ఏం! అప్పమానం రాధ! రాధ! అని తలుచుంటావు కనీసం యేరాధి కోమారైనా ఆమె నిన్ను తలుచుంటో లేదో!'

అవును మాలతి ఆమె నాకు మందే పెట్టింటో మాకేపెట్టింటో కాని ఆ మె అంటె నా కదోలాంటి తీయని మమత వుంది అదదానిగా ఆమెను నేను గొరివిన్నాను, తొలిసారిగా ఆడపిల్లల తొలిరోజు వుండే వెచ్చదనాన్ని, చలి చూపినదాన్నే. తొలిసారిగానే నామె కెం పు చెంపలనే ముద్దాడాను తన కనువాలలో నా రూపు చూసుకొన్నాను అనాటినుండే నేనామెను యెదలో దాచుకున్నాను. అనాడే ఆమె నా మెలకు దోచుకుంది

నాపిచ్చిరాజా వొకే వొకసారి పెద్దగా కొగిట వొదుగ ఎచ్చినందుకే, వొకే వొకసారి అధరాల మధురిమ నందించినందుకే యింత మురిసి వాతున్నావే ఆమెను మరచిపోలేక పోతున్నావే ఆమె నీ భార్య అయితే యింకెంత మురిసే వాడవో."

"పూవుల్లోబెట్టి పూజించేవాన్ని, నా అర్ధాంగిగా గౌరవించేవాన్ని నా పిల్లల తల్లిగా ప్రేమతో లాలించి పాలించేవాన్ని. నాచేత నైనంతవరకు సుఖ సీమలలో విహరింపజేసేవాన్ని."

"వాటుస్వామి, ఒక నిమిషం మోకిపట్టి కాస్త దమ్మతీసికొని మళ్ళీ చెప్పండి."

"యేం, చెప్పను మాలతి. యింకేం చెప్పను...రాధ నాహృదయంలో అనురాగ బీజాలు వల్లించి, అంకురించిన ప్రేమలతకు నీవుహానిని పెంచింది. చివరకు యిక పోతే...వోరగా మాలతివైపు చూశాడు రాజు.

"ఆఁ ఇకపోతె:" మునిపండ్ల మధ్య పెదవి నదిమిపట్టి క్రీగంట రాజువైపు చూసింది మాలతి.

"చెప్పుమంటావా" కొంటెగాచూశాడు.

"చెప్పు మహాకయా చెప్పు"

"అయితే నేచెప్పను"

"ప్లీజ్ చెప్పండి"

"ఇకపోతే పికసించిన అనురాగ సుమాల సువాసనల ఆఘ్రాణించాలని వొక రాతుమారై పువ్విల్లూపుతుంది.

"యెవరో ఆ అదృష్టవంతురాలు"

"అదృష్టవంతులు కాదు. మాలతీ, అనురాగ వంతురాలు అనే వాక్యాన్నైతే అదృష్టవంతురాలు. ఆమెకాదు నేనే అదృష్టవంతుణ్ని. నేనాకంటే దామె ఐశ్వర్యంకాదు, ఆ రూపం, ఆ అందం, ఆ మెత్తని మనస్సు, ఆరాజస మొ లి కే పర్వస్సు, ఆనిష్టికన్న మిన్నగా ఆమె నన్ను ప్రేమిస్తుంది. ఆరాధిస్తుంది. నా రాకకై యెదురు చూస్తుంది. రొక్కొక్క మారైనా కనిపించంది పిచ్చిదాన వొకా నంటుంది. నాలోపం సూసింలో యే మో నాకే అంతుబట్టకుండా వుంటుంది.

"అంతగా ఆశించే ఆడదాన్ని అదరింపకుండా రాధను యెందుకు తలుస్తావు. ఆమెముందు నీ రాచెంత. నీ ప్రేమకాలవలని ఆశించేది ఆమె. నీ ప్రేమను నిరాకరించింది రాధ. యా తారతమ్యం తెలుసుకోకుండా వున్నా పంచె పిచ్చిరంగానే వుంది."

"తెలుసుకున్నాను. తెలుసుకోకపోవడమేంటి యిప్పుడిప్పుడే రాధస్థానంలో ఆ రాతుమారి రూపురేఖలుదిద్దుకుంటుంది. ఆశించే ఆడదాన్ని మగాడు మర్చిలేడు. కాని కోరినవాన్ని నిరాదరించిన ఆడదాన్ని మగాడు త్వరలోనే మర్చిపోతాడు.

అది ఆత్మాభిమానమే కావచ్చు. పుట్టుకతో వచ్చిన గుణమే కావచ్చు యేదియేమైనా చేరువైన రాధ దూరమైంది. ఇక ఆరాతు మారి చిక్కుతుందన్న నమ్మకమేంటి?"

"తనకుతానై వలచిన రాతుమారి చిక్కకుండా యెక్కడికి పో తుం ది చెప్పు."

'యేమో యెవరికి తెలుసు" క్షణ క్షణమల్ జవరాండ్ల చిత్తమల్' అన్నాడొక కవి

"కాని తుమె వరించిన జవరాలు అలాకాదు"

'వరించిన జవరాలైతె జన్మతరించిపడుకుంటాను."

"రసప్రవంతి" "కావ్యసుధ"

"ఆఁ! ఆరాతుమారి మాట"

"ఆ!! అదే చెప్పరాని గుట్టు"

"అయితే వెళ్ళి పోతాను మరి" మళ్ళీ లేచింది మాలతి కుర్చీనైనుండి "

"ఆఁ ఆ చెబుతాను కూర్చో"రాజు మళ్ళీ మాలతిని కూర్చోబెట్టాడు

'అయితెచ్చు రాతుమారి యెవరు "

"ఏం చూడాలని వున్నదా ఆమెను'

'యేం! చూడకూడదా?'

"చూడొచ్చు కాని పిలాంటి అడపిల్ల మాత్రం చూడొద్దు "

యెందుకో!

యెందుకా ఆ సౌందర్యం చూసి అడవాంతా అసూయపడతారు

'పోదురు, ఐ బాయి, ఎరుకూ"

"నిజంగా చూడాలనుందా?"

'ఆ, అబద్ధంగా చూడాలనుంటుందా!"

యెక్కిరించింది మాలతి

'అయితె చూడు' అంటు మాలతి ముఖం దగ్గరికి తనముఖం పెట్టాడురాజు. మాలతి తలకొంచెం వెనుక్కుతీసికొన్నా యెక్కడ చూసేది 'అంది అయోమయంగా

నా కర్థమ్లో" అన్నాడు రాజు

అబ్బ యెంత తీయనిమాట యెంత హాయిగా వుంటీపూలు, అనుకుంది మాలతి మనసులో, చేతులతో రెండు కళ్ళుమూసుకొని.

"పొండి" మీ వేళాకోళము మీరూను అంది.

రాజు మాలతిచేతుల తప్పించి "నిన్ను కోరిన రాతుమారికి కక్షిమిదో తెలుసా "అంటు ముందుకు తలవంచి మాలతి బుగ్గను ముద్దాడాడు.

"ఛీ! పొండి!!' అంటు రాజు నవెనక్కుతోసి చెంపలకంటిన తడి తుడ్చుకుంది మానతి.....

గతమంతా స్మృతిలోకి రాగానే మాలతి కళ్ళనుండి నీరాలేరు.

"రాజా...రాధ లాగే నేను నీకు ద్రోహం చేశాను. ఆడజాతిని గౌరవించే నిన్ను మా ఆడజాతి అవమాన పరుస్తుంది. కాని రాజా నేను నీకు కావాలని ద్రోహం చేయలేదు. నా హృదయ పూర్వకంగా ప్రేమించానేగాని, నిన్నేనాడు ద్వేషించలేదు, పరుల మాటలు విని నా జీవితాన్నే నాశనం చేసుకున్నాను. నన్ను క్షమించు రాజు...నన్ను క్షమించు" అంటు పిచ్చిగా తనలోతానే మాట్లాడుకుంది మాలతి.

2

అనాడు మాధవి తను కాలేజీకి వెళ్ళిపోతున్న సమయంలో రాజు సెకిలిపై తోవలో కనిపించాడు. ప్రేమతో పలకరించాడు. రాజుతో తను మాట్లాడి వెళ్ళిపోయేసే ఇతనెవరు అని అడ్డించి మాధవి. మాదగ్గిర ఇంటువని, కాలోయే శ్రీవారని చెప్పినట్టు పక్కున నవ్వింది మాధవి."

"యెందుకే అలానవ్వుతావు, ఆయనంత వికారంగా కనిపించాడా నీకు" అంది తను.

"కాదు మాలతి ఆయన వికారంగా వుంటె పిలాంటి అందమైన ఆడవాళ్లెలా అయనకై చేతులు సాచుతారు? ఆయన అనురాగాన్నాశిస్తారు" అంది మాధవి.

"అయితే యెందుకు నవ్వావు" అంది తను.

"అతనానికి ప్రియురాలైందరా అని."

"యెందరెతేనేం మాధవి ద క్కే ది పట్టుకు వొక్కరికేగా" అంటింది తను.

"యెవరికి దక్కుతావో యేమో".

"యెవరో అదృష్టవంతురాలు" దీర్ఘం తీసింది మాధవి.

తనదే ఆ అదృష్టమని చెప్పుకుంటా మనుకుంది కాని యెందుకో చెప్పలేక పోయింది.

'చూడు మాలతీ. రాజు గురించి నే నెరిగిన విషయం చెబుతాను.

ఆయనకు తన గురి. ప్రక్కన నున్న వాటాలోని సుజాతకు సంబంధముంది. ఆ ప్రక్క వాటాలో మా పిన్నివాళ్ళున్నారు. అందుకే నేనప్పుడప్పుడు అక్కడికి వెళుతుంటాను. అప్రమేయం మా అమ్మాయి యితన్నె చూసు చిరిపి మాట లాడుతుంటుంది ఏదో పేదో అతని గురించి పోతుంది. అతని చూడగానే నవ్వుతుంది. యేదేదో తుర్చిస్తుంది. పగులబడి నవ్వుతుంది తను పరికిసే. ది గు లు గా వుంటుంది. తాను లేకుంటే, జవరాలా యేమంటావు. అసరి మగాళ్లనే నమ్మగూడదు. చూసిన ఆడదాన్నల్లా కోరుకుంటారు. యేదో మెత్తని మత్తుమాటలు చెప్పి వాళ్లను బోల్తాకొట్టించి. తను పని తీరిపోగానే తారుకుంటారు.

మాధవి చెప్పిన మాటలు వి న గానే తనలో అవమానం చెలరేగింది, హృదయం తగ్గిన మండింది. అమాటలో యెంత సత్యముందో తెల్సుకోవాలనుకుంది. కాలేజీ వదలగానే గబగబా యింటికి చేరి పుస్తకాలు కిటికీలో పెట్టి ముస్తాదై రాజు గదికి వెళ్ళింది.

అక్కడి దృశ్యం చూడగానే తనకాళ్ళ మండుకు సాగిలేదు. గదిలో సు జా త రాజు పగులబడి నవ్వుతుంటున్నారు. తను వచ్చినట్టు తెల్సుగానే రాజు నవ్వు ఆపి బయటికొచ్చాడు. పెనకాలే సుజాత బయటికొచ్చి, "మళ్ళీస్తానంది" అంటు నవ్వుతూ వెళ్ళిపోయింది. తన వొళ్లంతా తేళ్లు జెర్రులు ప్రాకుతున్నవి. పి జ మే మాధవి అన్నది నిజమే. ఆమె కీయవలో సంబంధం లేకుంటె వొంటిగా ఆ ల గదిలో ఆయనతో పగులబడివ్వుతుందా? యిక తను అక్కడ నిలబడలేక పోయింది, గబ గబ వెనుతిరిగి, రాజు అనుని. మా ల తీ వొక్కమాట విని పొమ్మని, యెంత బ్రతిమాలినా వినకుండా వెళ్ళి వచ్చింది ఆనాడు రాత్రంతా నిద్ర రాక చాలాబాధపడ్డది. తను, తెల్లవారగనే రాజు వాళ్ల వదినమిషి వొ క ఉత్తరం తెచ్చింది. ఆత్రంగ తడువకుండనే చించి పారే వేసింది తను. సాయంత్రం రాజు వచ్చి యెన్నోకబుర్లు చెప్పబోయాడు. కాని తను మొండిగా వినలేదు. వెళ్ళిపొమ్మని చీదరించుకుంది. అంతే అతను. వెళ్ళిన రాజు మళ్ళీ తనకు కనిపించలేదు.

ఈవారం పత్రికలో రాజు రచించిన "నను వలచిన చెలి"కవితలో చెలిని నేనే నని పిస్తుంది. అంతా నన్నుగురించే వర్ణించాడు. అంతా నాసొగసునే చిత్రికరించాడు. తనకు నేనెలా దక్కలేదో. అన్న విషయం స్పష్టంగా వ్రాశాడు. ఆకవితలోని యీ ఉత్తరం చదివిన తర్వాత నా తప్పేమిటో అర్థం యెంత తీయగా సంతోషించాడాయన. మళ్ళీ కవితలోని ఉత్తరం చదువసాగింది.

మాలతీ,

నా అనురాగమాల మాలతికి రాజు అనునులు. మాలతీ హృదయ పూర్వకంగా ప్రేమించానన్నావు. నన్నే ఆరాధిస్తున్నావన్నావు. నా ఆశాలతల చిగురింపజేసి, నా ప్రణయ రాజ్యరాణిగా వెలుగుతానన్నావు. యేమేమో చెప్పి యిప్పుడు నాకు దూరమౌతావా? ఇదేనీకు న్యాయం కాదు. మీ ఆడజాతికే న్యాయంకాదు. చెప్పుచెలి నన్నారించిన తప్పేమిటి? నేను నీకు చేసిన ద్రోహమేమిటి? నాకు దాలాదాలా దగ్గరయ్యావు. ఇప్పుడేమో అందకుండా పోతున్నావు బహుశా దాని కి కారణం నీవు చూసిన ఆనాటి దృశ్యం కాబోలు అనివనం వివరంగా వ్రాస్తున్నావు. ఇప్పటికైనా నిజం తెలుసుకుంటే సంతోషిస్తావు

నీవు నాతో చూసిన అమ్మాయి మా ప్రక్కవాటలో వుంటుంది నాకవితలన్నా కథలన్నా చాలా యిష్టంతో చదువుతుంది. మోమాటంలేకుండా నిర్భయంగా చర్చిస్తుంది.

రాజా అన్యాయంగా నాయకున్ని తుంచివేసావో. అడదాన్ని అంతగా వర్ణిస్తావెందుకవో. నీకథలు వాస్తవానికి అతి దగ్గరగా వుంటాయనో అనిపు నీవి కల్పిత కథలా లేక యదార్థాలా? అనో ఆమె నేను గదిలో వున్నంత కాలం ప్రశ్నలతో వేధిస్తుంది ఏదోవివరం వివరించి దానిలోనే విచిత్రంగురించి చెబుతూనను నవ్వుతుంది, నన్నునవ్విస్తుంది ఆమె నేను కేవలం స్నేహితులమేగాని మాకేలాంటి సంబంధంలేదు బహుశా నీవు మాయిద్దరిని చూసి అపార్థం చేసుకున్నావు ఆమె శీలవతి, కల్లాకపటంతెల్సనిది. సాహిత్యరసపిపాసి, కాలేజీపాఠాలతో నాతో కలుస్తుదేస్నేహితురాలు తెలిసిందా. ఆ శీలవతిని

భవిష్యత్తుకు రాచబాట పొదుపు

మన దేశంలో పొదుపు మొత్తాల సేకరణోద్యమం గణనీయమైన అభివృద్ధి సాధించింది. పొదుపు అలవాటును ప్రోత్సహించడం కోసం ఎన్నో పొదుపు పథకాలను క్రొత్తగా ప్రారంభించడం జరిగింది. నాలుగవ ప్రణాళికా కాలంలో జాతీయ పొదుపు సంస్థ పొదుపు మొత్తాల సేకరణ లక్ష్యాన్ని వెయ్యి కోట్లు అధిగమించి 1,374 కోట్ల రూపాయలు సేకరించగలిగింది.

భారత దేశంలో పొదుపు మొత్తాల సేకరణోద్యమానికి సుదీర్ఘమైన చరిత్ర ఉన్నది. 1884 లో ప్రభుత్వ పొదుపు బ్యాంకు ఏర్పాటుతో ప్రారంభమైంది. ఈ ఉద్యమం, ప్రజలలో పొదుపు చేసే అలవాటును ప్రోత్సహించడం ఆ బ్యాంకు లక్ష్యం. ఆ తరువాత 1917 లో తపాలా కార్యాలయ ఆయుర్దేళ్ళ నగదు సర్టిఫికెట్లు ప్రవేశపెట్టడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చే దాకా దేశంలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం తగినంత అభివృద్ధి సాధించ లేదు. స్వాతంత్ర్యానంతరం ప్రణాళికా సంఘం వారు మొదటి ప్రణాళికా కాలంలో 225 కోట్ల మేరకు చిన్న పొదుపు మొత్తాలు సేకరించాలని లక్ష్యం నిర్ణయించారు. చిన్న మొత్తాల పొదుపును ఉధృతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోబడ్డాయి. మొదటి ప్రణాళికా కాలంలో చిన్న మొత్తాల పొదుపు రూపంలో నికరంగా 242 కోట్లు సేకరించడం జరిగింది. ఈ మొత్తం రెండవ ప్రణాళికా కాలంలో 400 కోట్లకు, మూడవ ప్రణాళికా కాలంలో 575 కోట్లకు, నాలుగవ ప్రణాళికా కాలంలో 1,385 కోట్లకు పెరిగింది. అయిదవ ప్రణాళికా కాలానికి నిర్దేశించబడిన లక్ష్యం 1,850 కోట్లు అయితే, ప్రస్తుత ధోరణిని బట్టి ఈ లక్ష్యాన్ని అధిగమించడం సాధ్యమైనది అనిపిస్తున్నది.

పొదుపు పథకాలు

చిన్న మొత్తాలలో పొదుపు చేసేవారు తమ కనుకూలమైన పద్ధతిని ఎన్నుకొని పొదుపు చెయ్యడానికి వీలుగా ప్రస్తుతం పది పథకాలు అమలులో ఉన్నాయి. నాలుగు వరుసల ఏడేళ్ళ జాతీయ పొదుపు సర్టిఫికెట్లు ఉన్నాయి. వీటిలో రెండు వరుసల సర్టిఫికెట్ల మీద లభించే వడ్డీ మీద పన్ను ఉండదు. కాబట్టి ఇవి అధాయం పన్ను చెల్లించే వారికి లాభకరంగా ఉంటాయి. ఒక రకం సర్టిఫికెట్ల మీద ప్రతి సంవత్సరం వడ్డీ తీసుకోవచ్చు. ఇతర రకాల విషయంలో సర్టిఫికెట్ల కాలపరిమితి తీరిన తరువాత ఒకటి, రెండు, మూడు, నాలుగు సంవత్సరాల తరువాత చక్రవడ్డీ లభిస్తుంది. నెలనెలా పొదుపు చేసే వారి కోసం రెండు పథకాలున్నాయి. ఈ పథకాల క్రింద నెలనెలా నిర్దిష్టంగా కొన్ని సంవత్సరాల పాటు పొదుపు చేసేవారు తమ పొదుపు మొత్తాలపై ఆకర్షణీయమైన వడ్డీ పొందవచ్చు. ఈ పథకాలకు సంబంధించిన ఏజెన్సీలను ఏర్పాటుచెయ్యడానికి, వాటిపై అజమాయిషీ వహించడానికి జాతీయ పొదుపు సంస్థకు పూర్తి కాలపు అధికారులున్నారు.

వీరు చాలావరకు అనధికారులు వంటి కాలపు ఉద్యోగులు. పొదుపు పథకాలను గురించి వీరు ప్రజలకు వివరించి, ప్రజల నుంచి పొదుపు మొత్తాలను సేకరించి తపాలా కార్యాలయాలలో జమ కడ్తారు. ఇలా వీరు వసూలు చేసే మొత్తాలలో కొంత శాతం వీరికి కమీషన్‌గా లభిస్తుంది. ఏజెంట్ల ద్వారా జరిగిన వసూళ్లు 1970-71, 1974-75 ల మధ్య 37 కోట్ల నుంచి 110 కోట్లకు పెరిగాయి. 1975 ఏప్రిల్–జూన్ మధ్య వీరు చేసిన వసూళ్ళు 59 కోట్లు ఉన్నాయి.

తమ జీతాల నుంచి నెలనెలా పొదుపు చేసే నెల జీతాలు తెచ్చుకొనే వారి గ్రూపులు ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో ఇలాంటి గ్రూపులసంఖ్య 48,000. ఖిలాయ్ ఉక్కు కర్మాగారంలోని గ్రూపు అతి పెద్దది. ఈ కర్మాగారంలోని 40 వేల మంది ఉద్యోగులూ 60 వేల ఖాతాలలో నెలనెలా పొదుపు చేస్తున్నారు. ప్రైవేటు రంగంలో అతి పెద్ద గ్రూపు బంగాళాఫూర్‌లోని తాతా ఇనుము, ఉక్కు కంపెనీలో ఉన్నది. ఈ కంపెనీలోని ఉద్యోగులు 36 వేల మంది నెలనెలా పొదుపు చేస్తున్నారు.

గ్రామ ప్రాంతాలలో పొదుపు మొత్తాలను సేకరించేందుకు గ్రామ ద్రాంచిపోస్టు మాస్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహం ఇస్తున్నారు. 1974-75లో వీరుచేసిన వసూళ్ళ మొత్తం 6కోట్ల 79 లక్షలు.

మహిళా ప్రధాన్

1972 ఏప్రిల్‌లో ప్రధాన మంత్రి మహిళా ప్రధాన్ క్షేత్రీయబచత్ యోజన అనే క్రొత్త పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం క్రింద చిన్నచిన్నమహిళాసంఘసభ్యులు ఇంటింటికి వెళ్ళి గృహిణులను కలుసుకొని పొదుపు ఆవశ్యకత గురించి వారికి నచ్చజెప్పి వారినుంచి పొదుపు మొత్తాలను సేకరించి తపాలా కార్యాలయాలలో జమచేస్తారు. ఈ పథకం క్రింద పనిచేసే మహిళలకు 3 శాతం కమీషన్ లభిస్తుంది

పాఠశాల విద్యార్థులకు చెందినదీ, వారి చేతనే నిర్వహింపబడేదీ అయిన సేవింగ్స్ బ్యాంకు సంబంధికి. ఈ పథకం వ్యవహారాలను పాఠశాల ప్రిన్సిపల్ లేక హెడ్ మాస్టరు, ఇద్దరు ఉపాధ్యాయులు, ఇద్దరు విద్యార్థులు దర్శక కర్తలుగా ఉంటూ నిర్వహిస్తారు. ఈ పథకంలో సభ్యత్వం ఉన్న విద్యార్థులు సంబంధిక బ్యాంకులో డబ్బు డిపాజిట్ చేస్తారు. వారికిసేవింగ్స్ పాస్ బుక్కులు లభిస్తాయి.

తమ డిపాజిట్ మొత్తాలను వీరు 'ఏకీకృతయిల్' పాఠాలు, లేక చెక్కులద్వారా తిరిగి తీసుకోవచ్చు. సంబంధిత బ్యాంకుతో డబ్బు జమ అయిన ప్రతిసారీ దానిని తపాలా కార్యాలయంలో జమచెయ్యడం జరుగుతుంది. ప్రస్తుతం 8 400 పాఠశాలలు సంబంధిత తపాలా కార్యాలయాలు వీటిద్వారా 1974-75లో 95 లక్షల 50 వేల రూపాయలు వసూలైంది.

గ్రామీణ ప్రాంతాలలో పొదుపు మొత్తాల సేకరణకు మంచి అవకాశాలున్నా దృష్ట్యా జాతీయ పొదుపు వ్యవస్థ వారు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతుల చేత పొదుపు చేయించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం మార్కెటింగ్ సహకార సంఘాలలోనూ, మండి సంఘాలు. ఇతర గ్రామీణ సంస్థలలోనూ ప్రత్యేక ఏర్పాట్లు చెయ్యడం జరిగింది.

పారిశ్రామిక కార్మికులచేత వారి బోనస్‌లో కొంత మొత్తాన్ని పొదుపు చేయించడానికి కూడా జాతీయ పొదుపు వ్యవస్థవారు కృషి జరుపుతున్నారు.

ప్రోత్సాహక చర్యలు

చిన్న మొత్తాల పొదుపును మరింత ఆకర్షణీయంగా చేయడానికి డిపాజిటర్లకు అనేక విధాలుగా ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతున్నది. జాతీయ సేవింగ్స్ సర్టిఫికెట్లపై ఎన్ను లేకుండా ఉండడానికి సంబంధించిన పరిమితిని వడ్డీల విషయంలో 50వేల నుంచి 75వేలకు, జాయింట్ అకౌంట్ల విషయంలో లక్ష నుంచి లక్ష 50వేలకు పెంచారు.

అయిదవ ప్రణాళికా కాలంలో జనాభాలో మరింత ఎక్కువ భాగం ప్రజలచేత పొదుపు చేయించడానికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. అయిదవ ప్రణాళికాంతం నాటికి జనాభాలో 15 శాతం ప్రజలచేత పొదుపు చేయించాలని లక్ష్యం పెట్టుకొన్నారు. 1974-75లో ఈ లక్ష్యం 7.20 శాతం మాత్రమే. ఈ లక్ష్య సాధనకు జాతీయపొదుపు వ్యవస్థ ఈ క్రింది చర్యలు తీసుకొంటుంది.

1. ఉద్యోగాలు చేస్తున్నవారిలో జీతాలలో పొదుపుచేసే గ్రూపుల శాతాన్ని సరైనదిగా పెంచుతారు. ప్రస్తుతం ఈ గ్రూపుల శాతం 20 మాత్రమే.

2. అనుమతి పొందిన ఏజెంట్ల సంఖ్యను పన్నెండు వేల నుంచి 20 వేలకు పెంచుతారు.

3. మహిళాప్రధాన్ల సంఖ్యను నాలుగు వేల నుంచి పది వేల వరకు పెంచుతారు

4. పాఠశాల విద్యార్థులలో మూడవ వంతు మందికి సంబంధిక పథకాన్ని వర్తింప చేస్తారు.

5. గ్రామ పోస్టుమాస్టర్లందరికీ శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రామ ప్రాంతాలలో పొదుపుమొత్తాల సేకరణను బాగా పెంచుతారు.

6. అయిదవ ప్రణాళికా కాలంలో నికర వసూళ్ళను 1,850 కోట్లకు పెంచడానికి కృషి జరుగుతుంది. నాలుగవ ప్రణాళికా కాలంలో ఇలా వసూలైన మొత్తం 1,385 కోట్లు మాత్రమే.

పొలం పనులు

హైదరాబాద్, అనంతపూర్ జిల్లాలో బోరుబావి నీళ్ళు అధికంగా వేసిన ప్రాంతాలలో ఈ పైరును నాటు పద్ధతిగా అంటే అకు చుట్టు పద్ధతిగా అరింది వుంది. ఈ ప్రాంతాలలో చీడ నివారణకు పది శాతం బి. హెచ్. సి. పొడిని గాని పది శాతం కార్బారిల్ పొడిని గాని పది శాతం డి.డి.టి పొడిని గాని ఎకరానికి పది కేజీల చొప్పున పెడుతూ వల్లాలి. అదే విధంగా అనంతపూర్ జిల్లాలో నాటు అలక్ష్యంగా వేసిన ప్రాంతాలలో బోరుబావి పైరును కాండం తొలిచే పురుగు ఆశించి వుంది. ఈ ప్రాంతాలలో దీని నివారణకు ఇరవై శాతం ఎండోసల్ఫాన్ మందును గాని ఐదు శాతం ఎండోసల్ఫాన్ మందును గాని ఎకరానికి నాలుగు వందల యాభై మిల్లీలీటర్లను గాని లేదా నూరు శాతం పారాథియాన్ మందును ఎకరానికి నూరు మిల్లీలీటర్ల చొప్పున నీటిలో కలిపి పైరు మీద చల్లాలి.

హైదరాబాద్ జిల్లాలో వికారాబాద్ డివిజన్ లోని పర్గీ చేవెళ్ల, తాండూర్, వికారాబాద్ తాలూకాలలో కుసుమ పంట మీద కొన్ని పర్గీ దర్శనా క్షేత్రాలను ఏర్పాటు చేస్తారు. కాబట్టి ఈ అవకాశాన్ని ఈ సమితులలోని రైతులు వినియోగించుకోవచ్చు.

జొన్న మొలకెత్తినప్పటి నుండి పైరుకు ఇరవై ఐదు, ముప్పై రోజుల వయస్సు వచ్చే వరకూ ఈ పైరును తొలిచే పురుగు ఆశించే అవకాశముంది. కాబట్టి రైతు జొన్నను వివిధప్రాంతాలలో ఈ పురుగు దాడినుండి పైరును కాపాడుకోవాలి. ఇది ఆశించిన చోట్ల దీని నివారణకు ఇరవై శాతం ఎండోసల్ఫాన్ మందును గాని లేదా ముప్పై శాతం ఎండోసల్ఫాన్ మందును గాని ఎకరానికి నాలుగు వందల యాభై మిల్లీలీటర్ల చొప్పున నీటిలో కలిపి పైరు మీద చల్లాలి.

కనుమ, పరిగి జిల్లాలో బోరుబావి నీటిని ఉపయోగించి సుడితెగులు అంటే పొడు పోలు ఆశించివుంది. ఈ ప్రాంతాలలో దీని నివారణకు పది శాతం బి. హెచ్. సి. పొడిని గాని పది శాతం కార్బారిల్ పొడిని గాని ఎకరానికి పది కేజీల చొప్పున పెడుతూ వల్లాలి. లేదా పది శాతం కార్బారిల్ పొడి మూడు కేజీలను పది శాతం బి హెచ్. సి. పొడి ఏడు కేజీలను కలిపి పెడుతూ వల్లాలి. లేదా యాభై శాతం థైమెథోయేట్‌ను గాని ఇరవై శాతం థైమెట్ పెడుతూన్ గాని ఎకరానికి మూడువందల మిల్లీలీటర్ల చొప్పున లేదా యాభై శాతం మలాతియాన్‌ను ఎకరానికి వందల మిల్లీలీటర్ల చొప్పున నీటిలో కలిపి పైరుపై చల్లాలి. వర్షపు నీళ్ళను పైరును దగ్గర దగ్గరగా అంటే మూడు, నాలుగు అడుగులదూరం మించకుండా పాయలుగా తీసి మందుగాని మందునీరుగాని మొక్కల మొదళ్ళమీద బాగా పడేట్టు చల్లాలి. ఈ విధంగా చల్లితే ఈ పోలు బాగా అరికట్టబడుతాయి. అంతేగాని మందులను పెద్ద పైరుగాన చల్లటంవల్ల ఏ మేలు ప్రయోజనం వుండదు.

పొదుపు చేయడంలో బ్యాంకుల పాత్ర

ఏ దేశంలో అయినా ఉత్పత్తి, వివిధ రంగాలలో అభివృద్ధి స్థాయి ఉత్పత్తికి అవసరమైన కొన్ని అనుకూల పరిస్థితులు పైన ప్రాతిపదిక అంశాలపైన ఆధారపడి ఉంటుంది. ఉత్పత్తికి ముఖ్యంగా కూలీలు, కార్మికులు, పెట్టుబడి మొదలైనవి అవసరం. వీటి అన్నింటిని గరిష్టమైన స్థాయిలో అత్యంతమంగా ఉపయోగించుకోవడం జరిగినప్పుడే ఉత్పత్తి పెరుగుతుంది. వర్ధమాన దేశాలలో అంగబలం, వినియోగంలోకి తీసుకొనివారని సహజ వనరులు సమృద్ధిగా ఉంటున్నాయి. ఇటువంటి దేశాలలో కావలసినదల్లా పెట్టుబడి పెట్టుబడుల కొరతవల్ల శీఘ్ర ఆర్థిక వృద్ధిసాధనకు అవరోధం ఏర్పడుతున్నది

అందువల్ల ఆర్థికాభివృద్ధిసాధనకుగాను ఉద్దేశించిన ఏ పథకం అమలు పరచడానికైనా పెట్టుబడి సేకరించడం ఎంతైనా అవసరం. పెట్టుబడి పెరుగాలంటేమనం పూర్వంకంటే సొమ్ము అదా చెయ్యడం జరగాలి. అభివృద్ధి కృషి ప్రారంభించడానికి పరిమితి పెట్టుబడులవల్ల ఎంతైన కోహదం జరుగుతుంది. అయితే ఆ తర్వాత అభివృద్ధి కృషి అవిచ్ఛిన్నంగా నిరాటంకంగా కొనసాగాలీఅంటే దేశంలో వివిధ రంగాలలో ఖర్చులు సార్థకమైన మేరకు బాగా తగ్గించుకొని సొమ్ము అదా చెయ్యడం తప్పని సరిగా జరగాలి. పిదే మొప్పు పంపే ఉన్న జరించే అవకాశాలు ముందు, ఖమ్మం జిల్లాలో జొన్న పెరుగు ఈ పురుగు ఆశించి వుంది. దీని నివారణకు యాభై శాతం డి.డి.టి పొడిని ఎకరానికి రెండు కేజీల చొప్పున లేదా ఇరవై శాతం ఎండ్రిన్ మందును గాని ముప్పై ఐదు శాతం ఎండోసల్ఫాన్ మందును గాని ఎకరానికి నాలుగు వందల యాభై మిల్లీలీటర్ల చొప్పున నీటిలో కలిపి పైరు మీద చల్లాలి.

బోరుబావి వేరుశనగ, నల్ల నేల వంటి పెద్దదు వేసిన ప్రాంతాలలో ఈ పైర్ల కోతలు కాగానే ఈ రబీలో రెండవ పంటగా కుసుమను గాని శనగను గాని పులవను గాని వేసుకోవచ్చు. లోతైన కందగరిగి నేలని బాగా నీళ్ళు పుంపుకోగల తూములతో కుసుమ పైరును వేసుకోవచ్చు. ఎర్ర నేలలో పులవ వేసుకోవచ్చు.

పర్గీ పైరును ఆశించే కాయతొలిచే పురుగు నివారణకు ఇరవై శాతం ఎండ్రిన్ మందును ఎకరానికి నాలుగు వందల యాభై మిల్లీలీటర్లను గాని లేదా యాభై శాతం పెరాథియాన్‌ను ఎకరానికి మూడు వందల మిల్లీలీటర్లను గాని లేదా యాభై శాతం కార్బారిల్ పొడిని ఎకరానికి రెండు కేజీలను గాని లేదా నలభై శాతం మోనోక్రోటోఫాస్ మందును కలిపి పిచికారీ చేయడం ద్వారా నివారించవచ్చు.

రబీ, వరి అంటే తాడి వరి నాటు ముందుగా వేసుకోవాలి. మామూలు దేశవాళీ రకాలు బదులు అధిక దిగుబడి రకాలలో రబీ వరినాట్లు ముందుగా వేసుకుంటే దిగుబడిని ఎక్కువగా సాధించవచ్చు. అందులోనూ మధ్య కాలపరిమితిగల రకాలను అంటే నూటముప్పై, నూటముప్పైఐదు రోజుల కాలపరిమితిగల రకాలను ఎన్నుకొని నాట్లు ముందుగా వేసుకొని సాగు చేసుకుంటే అత్యధిక దిగుబడులను పొందవచ్చు. కాబట్టి ఆయా ప్రాంతాలకు అనువైన ఈ మధ్య కాల పరిమితిగల రకాలను ఎన్నుకొని ఇవ్వడు పెంబనే నారు మడ్లో పోసుకుని వీలైనంత త్వరలో నాట్లు పూర్తిచేసుకోవడం లాభదాయకంగా వుంటుంది. జయ, ఆర్.సి. నాలుగు, పద్మాలుగు, సోనా వంటి రకాలు అనువైనవి.

జొన్న విత్తిన ఇరవైరెండు, ముప్పై రోజుల తరువాత ఈ పైరును కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశముంది. కాబట్టి రబీ జొన్నను వివిధప్రాంతాలలో ఈ పురుగు దాడినుండి పైరును కాపాడుకోవడం ఎలా అనేదానిపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఈ పురుగు తగ్గించుకోడానికి ఇక్కడ చేసే పద్ధతి ఎక్కువగా సాధించవచ్చు. అందులోనూ మధ్య కాలపరిమితిగల రకాలను అంటే నూటముప్పై, నూటముప్పైఐదు రోజుల కాలపరిమితిగల రకాలను ఎన్నుకొని నాట్లు ముందుగా వేసుకొని సాగు చేసుకుంటే అత్యధిక దిగుబడులను పొందవచ్చు. కాబట్టి ఆయా ప్రాంతాలకు అనువైన ఈ మధ్య కాల పరిమితిగల రకాలను ఎన్నుకొని ఇవ్వడు పెంబనే నారు మడ్లో పోసుకుని వీలైనంత త్వరలో నాట్లు పూర్తిచేసుకోవడం లాభదాయకంగా వుంటుంది. జయ, ఆర్.సి. నాలుగు, పద్మాలుగు, సోనా వంటి రకాలు అనువైనవి.

జొన్న విత్తిన ఇరవైరెండు, ముప్పై రోజుల తరువాత ఈ పైరును కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశముంది. కాబట్టి రబీ జొన్నను వివిధప్రాంతాలలో ఈ పురుగు దాడినుండి పైరును కాపాడుకోవడం ఎలా అనేదానిపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఈ పురుగు తగ్గించుకోడానికి ఇక్కడ చేసే పద్ధతి ఎక్కువగా సాధించవచ్చు. అందులోనూ మధ్య కాలపరిమితిగల రకాలను అంటే నూటముప్పై, నూటముప్పైఐదు రోజుల కాలపరిమితిగల రకాలను ఎన్నుకొని నాట్లు ముందుగా వేసుకొని సాగు చేసుకుంటే అత్యధిక దిగుబడులను పొందవచ్చు. కాబట్టి ఆయా ప్రాంతాలకు అనువైన ఈ మధ్య కాల పరిమితిగల రకాలను ఎన్నుకొని ఇవ్వడు పెంబనే నారు మడ్లో పోసుకుని వీలైనంత త్వరలో నాట్లు పూర్తిచేసుకోవడం లాభదాయకంగా వుంటుంది. జయ, ఆర్.సి. నాలుగు, పద్మాలుగు, సోనా వంటి రకాలు అనువైనవి.

స్వార్థం

(శివ పేజీతరువాయి)

అందుకే "వేడికోరిక వేగిరపెట్టినాఅణచి పట్టి అవసరం దాటిపెట్టాడు"

మాకు మాలతీ ఏ కపటం లేకుండా నీకు అన్ని విషయాలు వివరించాను. ఇక నీ యిష్టం. ఆపైన నా అదృష్టం.

వుంటాను
నీ
"రాజా"

ఈ ఉత్తరం మా పనిమనిషితో మాలతికి పంపినాను కాని ఆమె కోపంతో ఆ ఉత్తరం చించేసిందని మా పనిమనిషితో చెప్పగానే ఆమె నాపై చాలా ఆగ్రహంతో వుందని గ్రహించాను ఏన్నోసార్లు ఆమెను కలుపడానికై ప్రయత్నించాను. కాని ఆమె నాకవకాశమివ్వలేదు.

ఈ మధ్య వేసవికాలంసెలవులురావడం నా మాలతి నన్నుకావాలని పేరేవాని భార్య కావడం జరిగిపోయింది విధికలాసమెలా వుంటే అలాగే అవుతుంది.

రాధ సౌగతులో మురిపించింది. మాలతి అవారసలో నన్ను ప్రపంచాన్ని మరిపించింది "నన్నువదలనిచెలి" నాకు దూరమైంది. విపల్పపేమికునిగా నా బ్రతుకుధారమైంది అరిపోతున్నా ఆశలతను చిగురింపచేయాలని నాజీవితంలో మరోసారి ప్రవేశించింది. ఆమెపేరు మాధవి.

అంతవరకు చదివిన మాలతి కన్నీరు తుడుచుకొని మాధవీ స్నేహితురాలిగానాకు నీవు సలహాయిచ్చి, నన్నుమోసపుచ్చిన రాజునుపెళ్ళాడిగా చేసుకున్నవా ఇదేనా నీవిదవు నీకు నేర్పిన సత్యత. సాటి ఆడదానిని స్నేహితురాలిగా నేనే దారికానా నీకు మోసం చేయడానికి. అంతా నాతల రాత కాకుంటే నాకు నీతులుచెప్పి నీవు నా రాజాతో చేతులు కల్పుతావా నన్ను గోతిలోపడదోసి, నీరొట్టెతిని పడవేసుకున్నావా. అబ్బాయెంతస్వార్థం. ఎంత మోసం అయినా చేతులు కాలిన తర్వాత ఆకులుపటుకోవడం అవివేకం నారాజాకు రాణిగా బ్రతుకే బ్రతుకు నోచుకోలేని దౌర్భాగ్యురాలను అనుకుంది మనసులో మళ్ళీకత చదువడం మొదలెట్టింది.

తరువాత నాధార్య మాధవి వొకనాడు జాకీవిషయం వివరించింది.

రాజా, మీరంటే నాకు చాలా యిష్టం. అందుకే యితరుల కష్టాలు లెక్కచేయకుండా నా స్వార్థంకొరకు వొక నాటకమాడాను. నాసుఖంకొరకు చేసిన నా యీ నేరాన్ని క్షమిస్తే ధన్యురాలనౌతాను.

ఒకరోజు నేను మీ ప్రక్కవాటాలో వున్న మా పిన్నిగారింటికివచ్చాను. మీరు అర్ధరాత్రుందు నిలబడి బ్రాస్‌సరిచేసుకుంటున్నారు. మీ పక్కనున్న కుర్చీలోని అమ్మాయి కూర్చొని దేదోవున్నకథ చదువుకుంటుంది. మీరు లేదేవో విషయాలుచెప్పి ఆమె చదువు సాగకుండా మధ్యమధ్యలోనవిస్తున్నారు. ఒకవరుసు పరాయి వాగవారిదిగర అంతవరనుపుగా వుంటుందేమిటికత అని మా పిన్నికుతూహలపడిగినాను. అయన కవిగారవిరచయితని తను వ్రాసిన కవిత్వాన్ని కథలను ఆమెకు వినిపిస్తుందాని అందుకే అలా వనువుగా వుంటుందనిచెప్పింది.

నీటుగా తయారై తెల్లనిబట్టల్లో మెరిసిపోతూ, అర్ధరాత్రుందు నిలబడి దువ్వుకుంటే మీరు అందంగా కనిపించారు. అంతటి అందగాడవైన నీలో సుజాత యింత వనువుగా వుంటుందంటే మీ ఆకర్షణకు లోబడిందేమోఅనుకున్నాను. ఆమె సంగతేమోగాని కాని నేను మాత్రం మీ ఆకర్షణకు గురియైనాను. అనాటినుండే నిన్నారాధించ మొదలుపెట్టినాను నీ అనురాగాన్నాశించాను. ఇతరులు నీ ప్రేమను దోచుకుంటుంటేమౌనసాక్షులేకపోయాను. అందుకే వొకనాడు నేను మాలతి కాలేజీకివెళ్ళేవేళ నీవు మ మ్మల్ని పరామర్శించి వెళ్ళిపోయిన తర్వాత ఆమె నాతో నీకాబోయే శ్రీమతినని చెప్పగానేనాకామె స్నేహితురాలైనా ఆమెపైఅసూయఉదయించింది. అందుకు నీవెలేనీ నిందమోపి నీకు ఆ అమ్మాయికి సంబంధం కల్పించి ఆమె మనస్సువిరుగగొట్టాను. అందుకే ఆమె పేరేవాని చేయిపట్టుకుంది. నా యీ తప్పునుక్షమించండి అని బ్రతిమాలింది.

నాలోకోపం బుసలుకొడుతూ పైకి లేచింది. వట్టరాని కోపంతో పగపట్టిన త్రాచులాపైకిలేచాను.

వారగాచూస్తూ కాలుబొటన వ్రేలితో నేలపై గీతలుగీస్తూ ఉత్తరం చేరిందా అంది.

కోపాన్నణచుకుంటూ "కాబోయేంలాకం యిస్తుందామె నాధార్య తన తప్పుమన్నించుకొని క్షమాపణ కోరుతుంటుంది. అందుకే యేంచేయలేక దిగాలుగా మళ్ళీ కుర్చీలో కూర్చున్నాను. శ్రీనిస్వార్థం యెంతవనైనా చేయిస్తుందిరా"

కథ చదివి బరువుగా విట్టూర్చింది మాలతి.

(అయిపోయింది)

క్షయ వ్యాధికి చికిత్స పద్ధతులు

క్షయవ్యాధి రెండు దశాబ్దాల క్రితం ఒక భయంకరమైన మరణ వ్యాధి క్రింద లెక్కకాగా ఇప్పుడు దీన్ని ఒక సాధారణ వ్యాధిగా పరిగణిస్తున్నారు. ఎందుకంటే, ఇండియాలోనూ, ఇతర దేశాలలోనూ జరిగిన వైద్య పరిశోధనల ఫలితంగా క్షయ రోగాలకు మంచి గుణమిచ్చే చికిత్సలు కనుగొనటం జరిగింది.

మదనపల్లి టి. బి. శానటోరియమ్ దేశంలో ప్రసిద్ధిగాంచినట్టిది. క్షయవ్యాధి పరిశోధన, చికిత్సా విషయాలలో ఇది ప్రముఖ భూమిక నిర్వహిస్తున్నది. ఇక్కడి శానటోరియమ్ పేరు టి. బి. రీసర్చి సెంటర్ ఆఫ్ యూనియన్ మిషన్ ట్యూబర్‌కులోసిస్ శానటోరియమ్. ఈ శానటోరియమ్ స్థాపించి అరవై సంవత్సరాలైంది. ఇక్కడి క్షయవ్యాధి పరిశోధన కేంద్రాన్ని 1950 లో స్థాపించారు. క్షయ వ్యాధిని జయించటంలో ఈ కేంద్రం ముఖ్యమైన పరిశోధనలు కొనసాగించింది

దేనిపై యక్షవ్యాధి నిపుణులగు డాక్టర్ జె. ప్రేమల్-మోలర్ నాయకత్వాన ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా ఉన్న టి. బి. బెసిలై (క్రిమి) లక్షణాలగు తెలుసుకొనటానికి విస్తృత పరిశీలనలు జరిపారు బి.సి. జి. టీకా మందులోని ఫలితం నిరోధకశక్తినికూడా పరిశీలించటం జరిగింది.

అమెరికా ప్రభుత్వ ప్రజారోగ్య శాఖవారు ఈ కృషికి 1964లో పి. ఎల్-480 పథకం నుంచి 19 లక్షల రూపాయల నిధి మిచ్చారు.

బి. సి. జి. టీకా మందును ఇర్వదు ప్రెంచి పరిశోధకులు 1906 లో కనిపెట్టారు. 1948లో భారత ప్రభుత్వం దీన్ని ఇండియాలో ప్రవేశ పెట్టింది. ఈ టీకా మందు పూటకి స్థానిక ప్రజలు తట్టుకోగలరో లేదో పరిశీలించ వలసిందిగా మదనపల్లి శానటోరియమ్ వారిని భారత ప్రభుత్వం కోరింది.

ఆ సందర్భంలో ఈ శానటోరియమ్ మదనపల్లిలో ఒ. సర్వే జరిపింది. అక్కడ ప్రజలలో క్షయ వ్యాధి వ్యాపక లక్షణాలను తెలుసుకొనటం ఆ పరిశీలన లక్ష్యం వ్యాధిసోకినవారూ, సోకనివారు గాక, అనుమానాస్పదమైన కేసులు కూడా ఈ పరిశీలన బృందానికి తటస్థించాయి.

ఈ సర్వే ఫలితం అమెరికా పబ్లిక్ హెల్త్ సర్వీసు వారికి అప్పగించింది. అప్పట్లో అమెరికా పబ్లిక్ హెల్త్ సర్వీసులో టి. బి. పరిశోధన అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కెరోల్ ఇ. పామర్ ఈ సర్వే పూర్తయిన తరువాత 1949లో ఇండియా వచ్చారు. అప్పటికే అయన అమెరికాలో టి. బి. వంటి ఊపిరితిత్తుల వ్యాధిలక్షణాలను చాలా మందిలో కనుగొనారు. అయితే, ఇది టి. బి. బేసిలై వంటిది కాదు. బహుశా ఎటిపికల్ మైక్రోబాక్టీరియా వంటిది అయి ఉండవచ్చునని అయిన తీర్మానించారు.

ఇట్లా ఎటిపికల్ బేసిలైవల్ ఊపిరితిత్తులకు సంభవించే వ్యాధులకూ టి. బి. కి సంబంధం ఉంటుందని డాక్టర్ పామర్ నిరూపించారు. అందుకనే మదనపల్లి పలితాలను గురించి వారు అంతటి ఆసక్తి ప్రదర్శించారు.

డాక్టర్ పామర్ ఈ విషయమై సీమ పంది కొక్కులపై విస్తృత పరిశోధనలు జరిపారు. బి. సి. జి. టీకా మందు తయారు చేసే సూక్ష్మక్రిమికీ, ఎటిపికల్ బేసిలైకీ అట్టే తేడా లేదనీ, కనుక ఈ క్రిమి (ఎటిపికల్ బేసిలై) క్షయవ్యాధికి రక్షణ కలిగించకలదనీ ఆయన నిరూపించారు.

భాస్కరన్ తామస్

చాలా. అంతే కాకుండా ఎటిపికల్ స్ట్రెప్టొమైసిన్, ఐసోనియాజిడ్ వంటి టి.టి.బి. మందులకు రాంగ లేదు.

ఎటిపికల్ బేసిలై మదనపల్లి ప్రాంతంలో అట్టే కనుపించ లేదని ఈ సర్వే తెలిపినట్లు డాక్టర్ మోలర్ చెప్పారు. వంద మంది క్షయ రోగులకు ఒక్కరిలోనే ఈ లక్షణం కనుపించటం ఒకరంగా "అదృష్టమే" నంటారాయన

మైక్రో బాక్టీరియా లక్షణాలు కనుపించటంలో పాటు బి. సి. జి. టీకా మందు పటుత్వం కూడా ఈ పరిశీలనలో వెల్లడైంది.

బి. సి. జి. పరీక్షలను 21,000మందికి జరిపారు. వీరిలో 10,000 మందికి క్షయ వ్యాధి ఉన్నట్లు తేలింది. మిగిలా 11,000 మందికి క్షయ లక్షణాలు కనపడలేదు. ఈ 11.00 మందిలో 5000 మందికి బి. సి. జి. టీకాలు వేశారు. తరువాత అయిదేళ్లలో ఈ టీకాలు వేయించుకొన్న వారిలో ఒక్కరికి కూడా టి. బి. సోకలేదు. టీకాలు వేయని వారిలో ఈ వ్యాధి కనపడింది. అయితే, ఈ అయిదేళ్ల తరువాత టీకాలు వేయించుకొన్న వారిలో కూడా ఈ వ్యాధి కనపడింది. కనుక బి. సి. జి. టీకాలు క్షయ వ్యాధిని తగ్గించటానికి తోడ్పడినట్లు మదనపల్లి సర్వే బృందం నిరూపించిందని డాక్టర్ మోలర్ అన్నారు.

"మదనపల్లి పరిశోధకులు టి.బి.రోగులపై ఆధునిక ఔషధాల ప్రభావాన్ని తెలుసుకోటానికి ఈ పరిశీలన దోహదకారి అయింది. రోగులు ఆస్పత్రులలో చేరవలసిన పని లేకుండా ఇళ్ల దగ్గరనే ఉండి ఈ మందులతో చికిత్స చేయించుకొనేట్లు చేయాలని వీరి ఉద్దేశం ఈ మందుల వాడకంలో గట్టి పర్యవేక్షణ అవసరమని రోగులను ఒప్పించడానికి కృషి చేయాలని డాక్టర్ మోలర్ అంటారు స్ట్రెప్టామైసిన్, ఐసోనియాజిడ్ వంటి మందులు బాగా పనిచేస్తాయని తేలింది" అని అన్నారాయన.

ఇండియాలో క్షయ రోగులను ఆస్పత్రులలో చికిత్స చేయటానికి తగినన్ని పడకలు లేవు గనుక ఇళ్ల దగ్గర ఉండి చికిత్స చేయించుకొనే పద్ధతికి అధిక ప్రాముఖ్యం ఇవ్వాలని ఈ ప్రముఖటి.బి. చికిత్సా నిపుణుడు అంటారు.

"ఇండియాలో ఆస్పత